


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 7 ఫిబ్రవరి 2026 15 పేజీలు


### కాంగ్రెస్-బీజేపీలకు
## మున్సిపల్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి

- ఆరు గ్యారెంటీలు అమలు కావాలంటే కాంగ్రెస్‌ను ఓడించండి
- వేములవాడ ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి కేటీఆర్ ఫైర్



**సూర్య ,వేములవాడ**

తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలంటే కాంగ్రెస్,బీజేపీ పార్టీలకు ఈ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పాలని టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్ పిలుపునించారు.శుక్రవారం వేములవాడ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన పట్టణంలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలపై ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.తెలంగాణకు కాంగ్రెస్, బీజేపీలు చేసింది ఏమీ లేదని,రెండు పార్టీల మోసాలను ప్రజలు గుర్తించి ఈ మున్సిపల్ ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ దొంగ మాటలతో అధికారంలోకి వచ్చి, అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తోందని మండిపడ్డారు.వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎన్నికల సమయంలో బాండ్ పేపర్ మీద రాసిచ్చిన ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తానని చెప్పి,ఆ హామీలను గాలికి వదిలేశారని విమర్శించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ ఇచ్చిన బాండ్ పేపర్‌ను ప్రజల (మిగతా 2లో)



### కరీంనగర్‌లో
## చేతులెత్తేసిన కాంగ్రెస్

- ఓడిపోతుందని తెలిసే కరీంనగర్ కు సీఎం రాకుండా పారిపోయారు
- ఎంఐఎంకు కాంగ్రెస్ మేయర్ పదవి ఆఫర్
- ముస్లిం ఓట్ల కోసం కాంగ్రెస్ లోపాయికారీ ఒప్పందం
- గంగుల నీ ముఖం మోదీకి తెలుసా?
- కేంద్రం నిధులిస్తే... అవి మేమే తెచ్చామనడానికి సిగ్గు లేదా?
- కాంగ్రెస్ కు ఎందుకు ఓటేయాలి?
- ఢిల్లీ నుండి గల్లీకి నిధులు తెచ్చే దమ్ము బీజేపీకే ఉంది
- ఎన్నికల ప్రచారంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతులెత్తేసిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఇంటెలిజెన్స్ వర్గాల ద్వారా ఈ సమాచారం రావడం తోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కరీం నగర్‌కు రాకుండా చొప్పదండికే పరిమి తమయ్యారని ఎద్దేవా చేశారు. ఘోర ఓటమి తథ్యమని తెలిసిన కాంగ్రెస్ పార్టీ ఎంఐఎంకు మేయర్ పదవి ఇచ్చేందుకు లోపాయికారీ (మిగతా 2లో)



### బీజేపీ- బీఆర్ఎస్ అంతర్గత ఒప్పందంతోనే
## కరీంనగర్ విధ్వంసం



- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి
- డీసీసీ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి 2లో

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

### మున్సిపల్ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

- ఎన్నికల ప్రక్రియ పై అధికారులకు పూర్తి అవగాహన కలిగి ఉండాలి
- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి** (వివరాలు లోపలి పేజీల్లో)

## కేటీఆర్ మాటలు అహంకారానికి నిదర్శనం

- వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్



**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణంలోని మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 09,10,15 వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించలని ఓటర్లను కోరుతున్నానని తెలిపారు. గత పది సంవత్సరాలలో ఒకసారి బీజేపీ బిఆర్ఎస్ కు అవకాశం ఇచ్చారని, నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కేటీఆర్ వేములవాడలో మాట్లాడిన మాటలు అతని అహంకారనికి నిదర్శనమని (మిగతా 2లో)




# కరీంనగర్‌లో చేతులెత్తేసిన కాంగ్రెస్

**(మొదటి పేజీ తరువాయి)**

ఒప్పదం చేసుకుందన్నారు. కరీంనగర్ కార్పొరేషన్‌కు కేంద్రం నుండి నిధులు తెచ్చి నేను అభివృద్ధి చేస్తే... మాజీ మంత్రి గంగుల కమలాకర్, మాజీ ఎంపీ వినోద్ కుమార్ ఆ నిధులు తామే తెచ్చానని చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. "గంగులా నేనడుగుతున్నా... నువ్వెవరో మోదీకి తెలుసా? నీ ముఖం ఎన్నడైనా చూసిండా? బీఆర్ఎస్ అడిగితే నిధులిస్తారా? బీజేపీ అడిగితే నిధులిస్తారా? అసలు అవన్నీ కేంద్ర నిధులా కాదా?"అని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం 10, 11, 55, 37, 48, 21, 22 డివిజన్ల అభ్యర్థులు డి.శంకర్, పండుగ స్వప్న, గుగ్గిళ్లపు మంజులా రమేశ్, కోడూరి ఏపీపీ చంద్ర టింకు, కర్ర పద్మ, కొండపల్లి సతీష్, బండ రమణారెడ్డిలను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థిం చారు. ఈ సందర్భంగా ఆయా స్ట్రీట్ కార్నర్ మీటింగుల్లో బండి సంజయ్ మాట్లాడుతూ మాజీ మంత్రి గంగుల కమలాకర్, మాజీ ఎంపీ వినోద్ కుమార్ ఇయాళే నిద్ర లేచినట్లుంది. కేంద్ర నిధులు తెచ్చి అభివృద్ధి పనులు చేయించి నేను బుక్ లెట్ ఇంటింటికీ పంపిస్తుంటే... వాళ్లకు భయమేసి ఇప్పుడు కరపత్రం కొట్టించి మేమే కేంద్రం నుండి నిధులు తెచ్చారని చెప్పడం సిగ్గు చేటు. నేనడుగుతున్నా... గంగులా.. నీ ముఖం మోదీకి తెలుసా? నిన్ను గుర్తుపడతారా? బీజేపీ కాకుండా బీఆర్ఎస్ అడిగితే నిధులు ఇస్తారా?... మోదీ నన్ను పిలిచి శభాష్ అని అభినందించి కరీంనగర్ కు అడిగిన నిధులు ఇస్తున్నారు. అందుకే ఇప్పుడు కూడా కరీంనగర్ కార్పొరేషన్ కు రూ.50 కోట్ల నిధులు వచ్చి రడీగా ఉన్నయ్ అని అన్నారు.నేను నిధులు తెస్తే... గంగుల కమలాకర్ మనుషులు కబ్జాలు చేయడం తప్ప చేసిందేమి లేదు. పేదోళ్ల జాగాలు కబ్జా చేయించిన 9 మంది కార్పొరేటర్లను నేనే జైల్లో వేయించా. 10వ వార్డులో ఉన్న వ్యక్తి కూడా కబ్జా చేస్తే జైలుకు పంపాలని అనుకుంటే మానవత్వంతో వదిలేయాలని డి.శంకరన్న కోరితే వదిలేసిన. అట్లాంటి కబ్జాకోర్లను గెలవనిద్దామా అని ప్రశ్నించారు.కరీంనగర్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ పూర్తిగా చేతులెత్తేసింది. ఈ విషయం తెలియడంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కరీంనగర్ కు రాకుండా చొప్పదండిలో మీటింగ్ పెట్టి అటు నుండి అటు పారిపోయిండు. ఇగ ఇక్కడున్న కాంగ్రెస్ నేతల గురించి చెప్పాల్సిన పనే లేదు. అట్లాంటి పార్టీకి ఎందుకు ఓటేయాలి? 6 గ్యారంటీలను అమలు చేశారా? పేదలకు ఇండ్లు ఇచ్చారా? మహిళలకు రూ.2,500లు, తులం బంగారం, స్కూటీ ఇచ్చారా? అవ్వాతాతలకు రూ.6 వేలు ఇచ్చారా? పొరపాటున కాంగ్రెస్ కు ఓటేస్తే ఎన్నికలైన వెంటనే ఇంటి పన్ను, నల్లాపన్ను సహా అన్ని రకాల పన్నులు పెంచి ప్రజల నడ్డి విరగ్గొడ తారు. ఆఖరికి రోడ్డుపై నడవాలంటే కూడా పన్నులు బాదుతారు జాగ్రత్త అని అన్నారు.

# కేటీఆర్ మాటలు అహంకారానికి నిదర్శనం

**(మొదటి పేజీ తరువాయి)**

తెలిపారు. వాడు వీడు అంటూ కేటీఆర్ మాట్లాడిన తీరు చూస్తుంటే అతని బుర్జ మనస్తత్వానికి నిదర్శనమని తెలిపారు. మొదట కేటీఆర్ వేములవాడ వచ్చినపుడు వేములవాడ అభివృద్ధి చేయలేదు ప్రజలను క్షమాపణలు కోరుతారు అనుకున్నామని, కానీ మా హయాంలో వేములవాడ అభివృద్ధి చేయలేము ప్రజలారా మన్నించండి అంటాడు అనుకున్నావ ని తెలిపారు. కేటీఆర్ నువ్వు మొదటి సమావేశంలో మాట్లాడుతున్నప్పుడు ని కుడివైపు మూడో బ్రిడ్జి కనిపించలేదా అని ప్రశ్నించారు. మీ హయాంలో అర్ధాంతరంగా ఆగిపోతే మేము వచ్చాక పనుంది ప్రారంభించామని, మీరు బ్రిడ్జి నిర్మాణ భూసేకరణకు నిధులు ఇవ్వకుంటే 12 కోట్ల నిధులు ఇచ్చి మేము బ్రిడ్జి పనులు చేస్తున్నామని తెలిపారు. కేటీఆర్ రెండో మీటింగ్ జరిగిన స్థలం వద్ద 80 ఫీట్ల రోడ్డు వెడల్పు నీ కంటికి కనిపించలేదా అని ప్రశ్నించారు. 80 ఫిట్ల రోడ్డు వెడల్పు లో నీ రెండవ మీటింగ్ జరిగిందని, అది నీ కళ్ళకు కనిపించిలేదా అని తెలిపారు. వేములవాడ అంటే కేటీఆర్ నీకెందుకు అంత చులకన అని ప్రశ్నించారు. నువ్వు వేములవాడ లో మీటింగ్ పెట్టిన ప్రతి చోట అభివృద్ధి చేసిన పనులు ఉన్నాయని తెలిపారు. మేము వందల కోట్ల రూపాయలతో అబివృద్ధి చేస్తున్నామని తెలిపారు.మేము కూడా వాడు వీడు అనొచ్చు కానీ మాకు సంస్కారం అడ్డు వస్తుందని తెలిపారు.మున్సిపల్ మంత్రిగా కేటీఆర్ ను ఫెయిల్ అయ్యావు అని తెలిపారు. మేము ఇక్కడే ఉండే వాళ్ళం అని, మా ప్రజలకు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండేవారం అని తెలిపారు.మీలాగా ఇచ్చిన మాట తప్పకుండా మేము రాసిచ్చిన బాండ్ పేపర్లో హామీలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఒకసారి సోయి ఉంటే చూస్కో అని తెలిపారు.నీ పక్కన ఉన్నవారు నీ మెప్పు పొందడం కోసం నువ్వు మాట్లాడితే చప్పట్లు కొడుతున్నారు అని తెలిపారు. వారందరికీ తెలుసు వేములవాడ అభివృద్ధి ఎంత జరిగిందో అని తెలిపారు.నువ్వు మాట్లాడేటప్పుడు నీ పక్కన ఉన్న కౌన్సిలర్ అభ్యర్థులు కూడా నువ్వు అనవసరంగా వేములవాడకు వచ్చావు అనుకున్నారు అని తెలిపారు. నువ్వు వేములవాడకు రాకుంటే బాగుండని నీ పక్కన ఉన్నవారు అనుకుంటున్నారు అని తెలిపారు.మీ హయాంలో గాలికి వదిలేసిపనులన పనులు ప్రస్తుతం ముమ్మరంగా జరుగుతున్నాయని తెలిపారు. కల్లిబొల్లి మాటలు ప్రజల నమ్మరని, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకొని చైర్మన్ పీఠం కైవసం చేసుకుంటామని పేర్కొన్నారు.

## యువ రక్తానికి పెరుగుతున్న మద్దతు

### - 11వ వార్డులో కొలిపాక అజయ్ విజయభేరి

**సూర్య, హుజురాబాద్**



ప్రజా సేవ చేయడం కోసం యువ రక్తం ముందుకు రావాలన్న కేసిఆర్ పిలుపు మేరకు తండ్రి కొలిపాక శ్రీనివాస్ అడుగుజాడల్లో రాజకీయాల్లోకి అడుగిడిన యువ నాయకుడు కొలిపాక అజయ్ కి ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుంది. బిసి సామాజిక వర్గానికి చెందిన కొలిపాక శ్రీనివాస్ 40 సంవత్సరాలుగా రాజకీయాల్లో అనేక పదవులు అనుభవించడమే కాకుండా తెలంగాణ ఉద్యమంలో కూడా పాలుపంచుకున్నారు. కొలిపాక శ్రీనివాస్ సతీమణి కొలిపాక నిర్మల సైతం కౌన్సిలర్ గా విజయం సాధించి వైస్ చైర్ పర్సన్ పదవి అధిష్టించింది. నిరంతరం సమాజ సేవలో ఉండి ప్రజలకు సేవలు అందిస్తున్న కొలిపాక శ్రీనివాస్ దంపతుల నుండి వారి కుమారుడు కొలిపాక అజయ్ స్ఫూర్తి పొంది ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మార్గదర్శకంలో రాజకీయాల్లో అడిగేవాడు. మొదటిసారిగా 11వ వార్డులో కౌన్సిలర్ గా పోటీకి దిగిన అజయ్ తన స్నేహితులతో కుటుంబ సభ్యులతో, బంధుమిత్రులతో కలిసి వార్డులో ప్రజలను కలిసి తనకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు. తన కుటుంబ రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తానని, వారి లాగే తాను సైతం ప్రజాసేవలో ఉంటానని ప్రజలకు వివరిస్తున్నారు. తాను కౌన్సిలర్ గా విజయం సాధిస్తే వార్డులో సమస్యలను అందరి సూచనలు, సలహాలతో మాత్రమే ముందుకు వెళ్తానని అందరి అదృష్టం మేరకు ప్రాధాన్యత క్రమంలో వాటి పరిష్కారానికి నడుము కడతానని విజయ్ వివరిస్తున్నారు. తండ్రి వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న అజయ్ ని ప్రజల ఆశీస్సులు లభిస్తుండడంతో విజయం బాటలో అజయ్ ఉన్నాడని ప్రజలంటున్నారు. వార్డులోని అన్ని వర్గాల ప్రజల మద్దతు కూడా కట్టుకుంటూ అజయ్ ముందుకు సాగుతున్నారు.

## ప్రజా విశ్వాసం తో విజయం వైపు కొయ్యడ శ్రీదేవి

### - 20వ వార్డులో పెరుగుతున్న శ్రీదేవి బలం

**సూర్య, హుజురాబాద్:**

రాజకీయంతో పాటు ఏ రంగంలో అయినా మహిళలు తలుచుకుంటే సాధించలేనిది లేదని నిరూపిస్తుందని మాజీ ప్రజా ప్రతినిధి కొయ్యడ శ్రీదేవి. గృహిణిగా అడుగుపెట్టిన కొయ్యడ శ్రీదేవి భర్త కమలాకర్ గౌడ్ ప్రజా ప్రతినిధిగా, ప్రజాసేవ పట్ల, రాజకీయాల పట్ల అవగాహన లభించింది. మహిళలకు వార్డు కేటాయించడంతో ప్రజల ఆశీస్సులతో కొయ్యడ శ్రీదేవి ప్రజాప్రతినిధిగా విజయం సాధించింది. ఇంతే కాకుండా బిఆర్ఎస్ లో అనేక పదవులు అధిష్టించి ప్రజాసేవలో చురుకుగా పాల్గొంటూ మంచి పేరు సాధించుకుంది. మహిళగా, గృహిణిగా, ప్రజా ప్రతినిధిగా మహిళ నాయకురాలిగా కొయ్యడ శ్రీదేవి రాజకీయాల్లో రాణిస్తుంది. వార్డు ప్రజలను కలుస్తూ ప్రజాసమస్యల పరిష్కారానికి తాను పునరంకితం అవుతానని, సమస్యల సాధనకు వెనుకడుగు వేసేది లేదని వార్డు ప్రజలకు వివరిస్తూ ఉండడంతో ప్రజలు ఆమె మద్దతుగా నిలుస్తున్నారు. అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ పరిష్కారం చేయడానికి తాను ముందుంటానని ప్రజలకు వివరిస్తూ ఉండడంతో ప్రజాసేవ పట్ల ఆమెకు గల నిబద్ధతను ఓటర్లు గుర్తించారు. 20వ వార్డులో ప్రజాభిమానంతో శ్రీదేవి విజయం వరించనుంది.





## కాంగ్రెస్ - బీజేపీలకు మున్సిపల్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి

**(మొదటి పేజీ తరువాయి)**

ముందు చూపిస్తూ,హామీల అమలుపై నిలదీశారు.నాలుగు సార్లు ఓడిపోయానని,తనకు ఓటు వేయకపోతే చనిపోతానని సానుభూతి డైలాగులతో ప్రజలను మభ్యపెట్టిన ఆది శ్రీనివాస్ గెలిచిన తర్వాత హామీలను అమలు చేయడం లేదని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.మంత్రి పదవి కోసం రేవంత్ రెడ్డి కాళ్లు పట్టుకుంటున్నారని విమర్శించారు.వేములవాడ నియోజకవర్గానికి ఆది శ్రీనివాస్ ఏం చేశారో చెప్పాలని సవాల్ విసిరారు.ఇస్తామన్న ఆరు గ్యారెంటీల్లో కనీసం ఒక్కదాన్నైనా అమలు చేశారా అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఈ మున్సిపల్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌కు ఓటు వేస్తే, ప్రజలు తమ మోసాలను ఆమోదించినట్లేనని రేవంత్ రెడ్డి ప్రభుత్వం భావిస్తుందని,భవిష్యత్తులోనూ హామీల అమలుపై దృష్టి పెట్టే అవకాశమే ఉండదని కేటీఆర్ ప్రజలను హెచ్చరించారు.నాలుగు వేల పెన్షన్,ఆసరా పెన్షన్, రైతు భరోసా,కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్,తులం బంగారం వంటి హామీలు నిజంగా రావాలంటే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేయాలని ప్రజలను కోరారు.అప్పుడే ప్రజలు కాంగ్రెస్ మోసాలపై ఆగ్రహంగా ఉన్నారని ప్రభుత్వానికి అర్థమవుతుందన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై కూడా కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు.కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి రెండుసార్లు ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ తెలంగాణకు చేసింది ఏమీ లేదని అన్నారు.ప్రతి ఇంటికి పదిహేను లక్షలు ఇస్తామని చెప్పిన ప్రధాని మోదీ,ఇచ్చిన హామీలన్నింటినీ పక్కన పెట్టారని ఆరోపించారు.ఎన్నికలు రాగానే దేవుడు, కులం,మతం పేరుతో ప్రజలను మోసం చేసి ఓట్లు దండుకుంటున్నారని బీజేపీపై విమర్శలు గుప్పించారు.బీజేపీ, కాంగ్రెస్ దొంగ మాటలకు మోసపోకుండా,పేదల కడుపు నింపి,తండ్రి లెక్క చూసుకొని తెలంగాణ సాధించిన బీఆర్ఎస్‌ను ప్రజలు గుర్తుంచుకోవాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.ఈ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కర్రు కాల్చి వాత పెట్టినప్పుడే ఆరు గ్యారెంటీల అమలుపై ప్రభుత్వం దృష్టి పెట్టాల్సి వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీలో పోటీ చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులు,నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు,పార్టీ సీనియర్ ఏనుగు మనోహర్ రెడ్డి,పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీజేపీ- బీఆర్ఎస్ అంతర్గత ఒప్పందంతోనే కరీంనగర్ విధ్వంసం

### - మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

### - డీసీసీ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తేనే నగరానికి ద్విగుణీకృత అభివృద్ధి సాధ్యమని డీసీసీ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ కొండగట్టు, వేములవాడ ఆలయాల అభివృద్ధికి ఒక్క పైసా కూడా మంజూరు చేయించలేదని మేడిపల్లి సత్యం విమర్శించారు. ప్రధాని మోదీ వేములవాడకు వచ్చినా ఆలయాభివృద్ధికి నిధులు ఇవ్వకపోవడం దారుణమన్నారు. హిందువుల ఓట్ల జపం తప్ప బీజేపీ అభివృద్ధి చేసింది ఏమీలేదని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో కార్పొరేటర్లు భూకబ్జాలు, దోపిడీలతో కోట్ల రూపాయలు దండుకున్నారని, ఇప్పుడు కొందరు కండువాలు మార్చుకుని బీజేపీలోకి వచ్చారని అన్నారు. మారింది కండువాలే తప్ప బుద్ధి కాదని ప్రజలు గమనించాలని సూచించారు. బీజేపీ––బీఆర్ఎస్ అంతర్గత ఒప్పందంతోనే కరీంనగర్ వెనుకబడిందని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తే పెద్ద ఎత్తున నిధులు మంజూరవుతాయని, కరీంనగర్ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని స్పష్టం చేశారు.ఈ విలేకరులు సమావేశంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇంచార్జ్ ఉట్కూరు నరేందర్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రహమత్ హుస్సేన్, మాజీ శాసనసభ్యులు ఆరేపల్లి మోహన్, కోడూరు సత్యనారాయణ గౌడ్, మాజీ హౌస్ ఫెడ్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, ఆకారపు భాస్కర్ రెడ్డి, ఏం డి తాజ్,సిరాజు హుస్సేన్,వెన్న రాజ మల్లయ్య,తదితరులు హాజరైనారు.

# తోబుట్టువుల మధ్య 'మున్సిపల్' సమరం

**- సిరిసిల్లలో అన్న వర్సెస్ చెల్లెలు - గులాబీ గూటిలో అన్న.. హస్తం నీడలో చెల్లెలు**

**- గతంలో 'అన్న' విజయం.. ఇప్పుడు 'చెల్లెలి' పంతం - ఓటర్ల తీర్పు ఎటువైపో?**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలు రసవత్తరంగా మారుతున్నాయి. సాధారణంగా రాజకీయాల్లో ప్రత్యర్థుల మధ్య సవాల్ ప్రతిసవాళ్లు సహజం. కానీ, ఇక్కడ మాత్రం ఒకే ఇంటికి చెందిన అన్నచెల్లెళ్లు రాజకీయ పోరులో తలపడుతుండటం పట్టణ ప్రజల దృష్టిని ఆకర్షిస్తోంది. పట్టణంలోని 16వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థిగా గుడ్ల శ్రీనివాస్, కాంగ్రెస్ అభ్యర్థిగా ఆయన సోదరి గుజ్జె తార పోటీలో నిలిచారు.

**- రెండోసారి తలపడుతున్న తోబుట్టువులు**

వీరిద్దరి మధ్య పోరు ఇది మొదటిసారి కాదు. గత మున్సిపల్ ఎన్నికల్లోనూ వీరు ఒకరిపై ఒకరు తలపడ్డారు. ఆ సమయంలో బిఆర్ఎస్ నుంచి పోటీ చేసిన గుడ్ల శ్రీనివాస్ విజయం సాధించగా, స్వల్ప ఓట్ల తేడాతో గుజ్జె తార ఓటమి పాలయ్యారు. మరోసారి అదే వార్డులో తలపడుతుండటంతో ఈ పోరు అటు కుటుంబ సభ్యుల్లో, ఇటు ఓటర్లలో ఉత్కంఠను పెంచుతోంది.



**- గెలుపుపై గుజ్జె తార ధీమా**

రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండటం తనకు కలిసి వస్తుందని గుజ్జె తార ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. "గతంలో స్వల్ప ఓట్లతో ఓడిపోయాను, కానీ ఈసారి ప్రజల మద్దతు నాకే ఉంది. అధికార పార్టీ అభ్యర్థిగా నన్ను గెలిపిస్తే వార్డుకు అత్యధిక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తాను" అంటూ ఆమె ఇంటింటి ప్రచారంలో హామీ ఇస్తున్నారు.



**- చేసిన అభివృద్ధి గెలిపిస్తుంది - గుడ్ల శ్రీనివాస్**

మరోవైపు సిట్టింగ్ కౌన్సిలర్‌గా ఉన్న గుడ్ల శ్రీనివాస్ తన అనుభవంపై నమ్మకం పెట్టుకు న్నారు. గత ఐదేళ్లలో వార్డులో చేసిన అభివృద్ధి పనులే తనను మళ్ళీ గెలిపిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేస్తున్నారు. కార్యకర్తలతో కలిసి జోరుగా ప్రచారం చేస్తూ, సంక్షేమ ఫలాలు అంద రికీ అందేలా చూస్తానని ఓటర్లను అభ్యర్థిస్తు న్నారు.

**- ఓటర్ల తీర్పు ఎటువైపు?**

ఈ అన్నచెల్లెళ్ల పోరులో రాజకీయ బంధం కంటే పార్టీ సిద్ధాంతాలే ప్రధానంగా కనిపిస్తున్నాయి. ఒకరు అనుభవంతో పట్టు నిలుపుకోవాలని చూస్తుంటే, మరొకరు అధికార పార్టీ అండతో మార్పు తీసుకురావాలని ప్రయత్నిస్తున్నారు. రక్త సంబంధీకులు ప్రత్యర్థులుగా మారిన ఈ వార్డులో.. ఓటర్లు "అభివృద్ధి"కి పట్టం కడతారా లేక "అనుభవం"కే మొగ్గు చూపుతారా అనేది వేచి చూడాలి.

# ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ఈ నెల 25వ తేదీ నుంచి వచ్చే నెల (మార్చి) 16వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ కోసం ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సంబంధిత అధికారులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఛాంబర్ లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం ఇంచార్జి కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ... ఇంటర్ ఫస్ట్ ఇయర్ నుంచి 4046 మంది, సెకండ్ ఇయర్



నుంచి 4060 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు.పరీక్షలు ఉదయం 09.00 గంటల నుంచి 12.00 గంటల వరకు నిర్వహిస్తారని వెల్లడించారు. విద్యార్థుల హాల్ టికెట్లు సిద్ధం అవుతున్నాయని వివరించారు. ప్రశ్నపత్రాలను పరీక్షా కేంద్రాలకు తరలించే సమయంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. గుర్తింపు పొందిన వారిని తప్ప ఎవరినీ అనుమతించరాదని ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.వేసవి దృష్ట్యా వైద్య శాఖ అధికారులు పరీక్షా కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించాలని అధికారులను ఆదేశించారు. మహిళా పోలీస్ సిబ్బందికి డ్యూటీ కేటాయించాలని సూచించారు. కేంద్రాల్లో పరీక్ష రాసే వారికి అన్ని వసతులు కల్పించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శరత్ కుమార్, కలెక్టరేట్ పర్యవేక్షకులు వేణు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నాగుల సాంబయ్య గౌడ్ నియామకం

**సూర్య బోయినపల్లి**



మండలంలోని వరద వెల్లి గ్రామానికి చెందిన వార్డు సభ్యులు నాగుల సాంబయ్య గౌడ్ ను తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంక్షేమ సంఘం అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియామకమైన నాగుల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ వార్డు సభ్యుల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తానని రాష్ట్రంలో ఉన్న వార్డు సభ్యుల సమస్యల పరిష్కారానికి నిరంతరం ముందుండి వారికి సేవకుడిలా ఉంటానని పేర్కొన్నారు. తెలంగాణ వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నా నియామకానికి కృషి చేసిన రాష్ట్ర వార్డు సంక్షేమ సంఘం అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్‌కు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెస్రం నర్సయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. వార్డు సభ్యుల సంక్షేమ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని అన్ని జిల్లాలలో త్వరలో కమిటీలు వేస్తామని తెలిపారు.

## మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమిపూజ

**- భవన నిర్మాణానికి ఉపాధి హామీ రూ. 10లక్షల నిధులు మంజూరు**

**- భూమి పూజ చేస్తున్న సర్పంచ్ మహేష్ యాదవ్**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో శుక్రవారం మహిళా సమాఖ్య సంఘ భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ చేకూటి మహేష్ యాదవ్ పాలకవర్గంతో కలిసి భూమి పూజ చేశారు. మహిళా సమైక్య సంఘ భవన నిర్మాణానికి ఉపాధి హామీ ద్వారా రూ.10 లక్షల నిధులు మంజూరు అయ్యాయని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాబు, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు భాగ్య, ఐకెపిసిసి లావణ్య, కార్యదర్శి సుభద్ర, వార్డు సభ్యులు, అధికారులు, మహిళ సమాఖ్య సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలి

**సూర్య వీర్నపల్లి**



వేసవికాలంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు. వీర్నపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో 17 గ్రామాల సర్పంచులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో పైప్లాన్ లీకేజీలను తక్షణమే అరికట్టాలని, నీటి వృథాను నివారించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, డిపిఓ షఫీజుద్దీన్, ఇరిగేషన్ సిబ్బంది సుమలత, పవని, ఎంపీడీవో, ఎంపీవో, మిషన్ భగీరథ రాము, అనిల్, కార్తికేయ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## భక్తులకు సాఫీగా దర్శనం అయ్యేలా ఏర్పాట్లు చేయాలి

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- వేములవాడలో శివరాత్రికి చేస్తున్న ఏర్పాట్ల పరిశీలన**

**సూర్య వేములవాడ**

మహా శివరాత్రి జాతర సందర్భంగా భక్తులకు సాఫీగా దర్శనం అయ్యేలా ఏర్పాట్లు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మహా శివరాత్రి జాతర సందర్భంగా వేములవాడ శ్రీ భీమేశ్వరస్వామి ఆలయంలో చేస్తున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం పరిశీలించారు. ముందుగా వీఐపీ దర్శనాల కోసం చేసిన ప్రత్యేక ద్వారం, బారికేడింగ్ ను పరిశీలించి శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ ఈఈ రాజేష్ కు సూచనలు చేశారు. క్యూ లైన్లు పరిశీలించి, నీటి సదుపాయం ఏర్పాట్లను సందర్శించి ఎక్కువ చోట్ల తాగునీటి పాయింట్లు పెట్టి భక్తులకు అందించాలని సూచించారు. అక్కడి నుంచి నూతన బద్ది పోచమ్మ ఆలయ నిర్మాణ వద్ద ఉన్న ఖాళీ స్థలంలో స్వామివారి ప్రసాదం కౌంటర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కళ్యాణకట్టను పరిశీలించి.. పలు సూచనలు చేశారు. మొబైల్ టాయిలెట్ల సంఖ్య మరింత పెంచాలని ఆదేశించారు.

**- జాతర వైభవంగా నిర్వహించాలి**

మహా శివరాత్రి సందర్భంగా స్వామి వారి ఆలయాన్ని పూల అలంకరణతో అందంగా ముస్తాబు చేసి.. జాతరను వైభవంగా నిర్వహించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. పార్కింగ్ స్థలం వద్ద కోడెల టికెట్ కౌంటర్, పందిర్లు, శివార్చన స్టేజీ పరిశీలించారు. మహా శివరాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రణాళిక ప్రకారం ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. పరిశీలనలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీఓ రాధాభాయి, ఆలయ ఈఈ రాజేష్, డీఈ రఘునందన్, తహసీల్దార్ జయంత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ తదితరులు ఉన్నారు.



# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

## - అధికార పార్టీ అండతోనే అభివృద్ధి సాధ్యం - ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**సూర్య,రాయికల్**

మహిళలు ఆర్థిక,సామాజిక,విద్యా, రాజకీయ వంటి అన్ని రంగాల్లో ముందుండాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ మండలంలోని ఆలూరు,రాజ్ నగర్ గ్రామాల్లో మహిళా సమాఖ్య భవనాల నిర్మాణానికి 10 లక్షల చొప్పున మంజూరు కాగా శుక్రవారం ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని, విద్యారంగం, వైద్య రంగం మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.అధికార పార్టీ అండతో అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు.గ్రామాలలో ప్రభుత్వ భూములు అందుబాటులో ఉండటంతో



మహిళా సంఘాల శాశ్వత భవనాల నిర్మాణం చేపట్టాలని,మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులు ప్రభుత్వానికి ఎంతో కాలంగా విజ్ఞప్తి చేస్తున్న నేపథ్యంలో ప్రజా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.మహిళలకు గౌరవం,భద్రత, ఆత్మవిశ్వాసం కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ ప్రసాద్, సర్పంచులు నల్లాల స్వామి,భారతపు రాజేష్,ఉప సర్పంచ్ లు సల్ల మహేష్,శ్రీనివాస్,మండల నాయకులు రవీందర్ రావు,కోల శ్రీనివాస్,మోర హనుమండ్లు, గన్నె రాజిరెడ్డి భాస్కర్ రావు,సురేందర్ రెడ్డి రామ్ రెడ్డి ఆయా గ్రామాల,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

## - ఎన్నికల ప్రక్రియ పై అధికారులకు పూర్తి అవగాహన కలిగి ఉండాలి

## - జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి బి. సత్యప్రసాద్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని ఆడిటోరియం లో ఆర్వోలకు, ఏఆర్వోలకు, కౌంటింగ్ అధికారులు, సూపర్వైజర్స్, అసిస్టెంట్ సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ ట్రైనింగ్ కార్యక్రమాన్ని వీడియో పవర్ ప్రెజెంటేషన్ ద్వారా అవగహన కల్పిస్తూ ఎన్నికల విధుల పట్ల దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలంటే మనకు నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో పోలింగ్ చాలా ముఖ్యమైన అంశమని, ప్రతి అంశం నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని తెలిపారు. ఎన్నికల్లో పోటీచేయు అభ్యర్థులకు సంబంధించిన కరపత్రాలు, గోడ పత్రాలు, ప్రచార వాహనాల అనుమతులను తీసుకోవాలంటే సంబంధిత అధికారులను సంప్రదించాలని తెలిపారు. శిక్షణ పొందుతున్న ప్రతి అధికారి ప్రతి చిన్న అంశాన్ని వారికి కలిగే సందేహాలను శిక్షణ లో పూర్తి స్థాయిలో విచా రించి అన్నింటిపైన పూర్తి స్థాయిలో అవగాహనా పొందాలన్నారు. ట్రైనింగ్ హాల్ నుంచి పూర్తి అవగాహనతో బయటకు వెళ్లాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమవాళికి లోబడి మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పగడ్బందీగా ఎన్నికలు నిర్వహించుటకు అధికారులు సమన్వయంతో క్షేత్ర స్థాయిలో పనిచేయాలని అన్నారు. పోలింగ్ జరిగే సమయంలో పోలింగ్ కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్లు వెబ్ క్యాస్టింగ్ పాత్ర చాలా కీలకం అన్నారు. పోలింగ్ కు సంబంధించిన అన్ని రకాల మెటీరియల్ ను, అన్ని రకాల పత్రాలను డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లోనే సమకూర్చుకోవాలని ఎలాంటి గ్యాప్ లేకుండా చూసుకోవాలని కోరారు. అలాగే కౌంటింగ్ రోజున కౌంటింగ్ అధికారులు కౌంటింగ్ కొరకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల్లో పోలింగ్ కౌంటింగ్ ప్రశాంతంగా జరిగే విధంగా అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్, జిల్లా నోడల్ అధికారి రవి కుమార్, టి వో టి లు, జిల్లా ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీలో చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన

**సూర్య కొడిమ్యాల**

కొడిమ్యాల మండలం గంగారాం తండా గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వ హించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ వినోద్ నాయక్, ఐసీడీఎస్ సూపర్వైజర్ ఉమాదేవి హాజరై మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పోషకాహారంతో పాటు ఆటపాటలతో కూడిన ప్రాథమిక విద్యను అందిస్తున్నామని తెలిపారు. చిన్నారుల శారీరక, మానసిక అభి వృద్ధిలో అంగన్వాడీ కేంద్రాల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మంజుల, ఆయా, తల్లిదండ్రులు, చిన్నారులు పాల్గొన్నారు.



## న్యాయవాదుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని వినతి

**సూర్య జగిత్యాల**

పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జగిత్యాల బార్ అసోసియేషన్ బాధ్యులు హైకోర్టు జడ్జిలను కలిసి వినతి పత్రం సమర్పించారు. శుక్రవారం జగిత్యాల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీరాములు, జనరల్ సెక్రటరీ అందె మారుతి, ఎ జి పి బోగ ఓం ప్రకాష్, కార్యవర్గ సభ్యులు తుమ్మనపల్లి రమేష్, కాసుగంటి లక్ష్మణ్‌కుమార్ తో కలిసి, జిల్లా పోర్ట్‌ఫోలియో జడ్జి, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రేణుకా యారా, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె. లక్ష్మణ్‌లను తెలంగాణ హైకోర్టులో కలిసి పెండింగ్ సమస్యలపై ఒక మెమోరాండం సమర్పించి సమస్యలు పరిష్కరించాలని కోరారు.



## మంత్రి శ్రీధర్ బాబును కలిసిన తుంగూరు సర్పంచ్

**సూర్య బీర్పూర్**

బీర్పూర్ మండలం తుంగూరు గ్రామ అభివృద్ధి పనులు నిమిత్తం సర్పంచ్ రాజ గోపాల్ రావు తెలంగాణ రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది. మన గ్రామాలను అభివృద్ధి చేసుకోవడానికి అవసరమైన సహాయం అందించాలని కోరగా సానుకూలంగా స్పందించిన శ్రీధర్ బాబు మన మండలానికి తుంగూరు గ్రామానికి అభివృద్ధిలో ముందుకు వెళ్లడానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. అభివృద్ధి పనుల ప్రారంభం కోసం త్వరలో మన మండలానికి రావలసిందిగా శ్రీధర్ బాబుని మర్యాద పూర్వకంగా ఆహ్వానించడం జరిగింది. సానుకూలంగా స్పందించిన శ్రీధర్ బాబు తప్పకుండా వస్తాను అని తెలిపారు. మారుమూల గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం తరఫున వీలైనంతగా సహాయ సహకారాలు అందించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని ఈ సందర్భంగా ఐటీ మంత్రివర్యులు శ్రీధర్ బాబు తెలిపారు.



## ధర్మపురి మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ దే హవా

**సూర్య ధర్మపురి**



ధర్మపురిలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ దే హవా కొనసాగుతుందని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ధర్మపురి మున్సిపాలిటీలోని 8,9,10,11,15 వ వార్డుల్లో పర్యటించారు. పట్టణ కేంద్రంలోని మూలబండ వద్ద కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు వొజ్జల లక్ష్మణ్, జక్కు పద్మ, సంగి ఆనంద్ లకు మద్దతుగా నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు.ఈ నెల 11న జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతూ, కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని మంత్రి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్, బుగ్గారం జడ్పిటిసి బాధినేని రాజేందర్, ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా బీర్పూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి రథోత్సవం

**సూర్య బీర్పూర్**

బీర్పూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి రథోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణిప్రవీణ్ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాత రమేష్, ఘర్షకుర్తి రమేష్, మధుర వేణి మహేష్ యాదవ్, పెండ్యాల ప్రతాప్ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కోరుట్లలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఫ్లాగ్ మార్చ్

**సూర్య కోరుట్ల**



కోరుట్ల పట్టణంలో రాబోయే మున్సిపాలిటీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలనే ఉద్దేశంతో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, మెట్పల్లి డీఎస్పీ అడ్డూరి రాములు ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణ పరిధిలోని పలు వార్డుల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, సామాన్య ప్రజలను ప్రలోభాలకు గురి చేయకుండా, ప్రతి పౌరుడు స్వేచ్ఛగా తన ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పోలీసులు తెలిపారు. అలాగే ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉందని పేర్కొన్నారు.ఈ ఫ్లాగ్ మార్చ్‌లో కోరుట్ల సీఐబి సురేష్ బాబు, మెట్పల్లి సీఐ అనిల్ కుమార్, కోరుట్ల ఎస్సై ఎం. చిరంజీవి, ఎస్సై రామచంద్రం, మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి, కతలాపూర్ ఎస్సై రవికుమార్, మెట్పల్లి ఎస్సై కిరణ్ కుమార్, మల్లాపూర్ ఎస్సై అనిల్, ఇబ్రహీంపట్నం ఎస్సై నవీన్‌తో పాటు సబ్ డివిజనల్ ఫోర్స్‌కు చెందిన సుమారు 70 మంది పోలీసులు పాల్గొన్నారు.


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
శనివారం 7 ఫిబ్రవరి 2026 5


# మార్నింగ్ వాక్‌లో సందడి చేసిన ఎమ్మెల్యే

## - అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని విజ్ఞప్తి

సూర్య పెద్దపల్లి

పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాల మైదానంలో శుక్రవారం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సందడి చేశారు. వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి ఆయన మార్నింగ్ వాక్ చేశారు. ఈ సందర్భంగా అక్కడి వారితో కాసేపు ముచ్చటించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రతి ఒక్కరూ వ్యాయామాన్ని అలవాటు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మునిసిపాలిటీలు కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపు కోసం కృషి చేయాలని తెలిపారు. అనంతరం పెద్దపల్లి పట్టణంలో 1వ వార్డు పూరెళ్ళ శైలజ, 5వ వార్డు గుజ్జుల కుమారస్వామి, 13వ వార్డు పాగాల శ్రీకాంత్, 14వ వార్డు మహమ్మద్ అస్లం పర్వేజ్, 15వ వార్డు నేత్తెట్ల కొమురయ్య ఏకుమార్, 16వ వార్డు నాంసాని శ్రీనివాస్, 17వ వార్డు తోట



ఫణిందర్, 18వ వార్డు భూతగడ్డ సంపత్, 32వ వార్డు తిర్రి శ్రీలత, 33వ వార్డు భూతగడ్డ స్వప్న, 34వ వార్డు యం.డి.ఎ అష్రాఫ్ షరీఫ్, 35వ వార్డు దేవనంది రమాదేవి, 36వ వార్డు ముస్కాన్ నాజ్ లకు మద్దతుగా ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఇంటికీ చేరుతున్నాయని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. వార్డుల అభివృద్ధి కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, 'చేయి' గుర్తుకు ఓటు వేయాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జయం రాజేష్ కుమార్ శర్మదే అంటున్న 52వ డివిజన్ ప్రజలు

## - ప్రజలే రాజేష్ కుమార్ శర్మ గెలుపును కోరుకుంటున్నారు - బిజెపి రాష్ట్ర నాయకులు కాసిపేట శివాజీ

సూర్య-గోదావరిఖని

విజయం ఆయనకు సుపరిచితం.. ఇందులో ఏ మాత్రం అతిశయోక్తి లేదు...రామగుండం నగర పాలక సంస్థ 52 వ డివిజన్ కమలం ఖాతాలో చేరబోతుంది అనడంలో కూడా సంశయం లేదు. ఎందుకంటే ఇప్పుడు వ్యాపార రంగం నుంచి ప్రజాసేవ వైపు అడుగులు వేస్తున్న గోదావరిఖని ప్రముఖ వ్యాపార దిగ్గజం రాజేష్ కుమార్ శర్మ ఎన్నికల ప్రచారంలో తనదైన శైలిలో ముందుకు



దూసుకుపోతున్నారు. అడుగడుగునా ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తోంది. గోదావరిఖని పట్టణంలోని కళ్యాణ్ నగర్, అడ్డగుంటపల్లి ఓటర్లు భారతీయ జనతా పార్టీ నుంచి బరిలోకి దిగిన రాజేష్ కుమార్ శర్మ గెలుపు కు దగ్గరలో ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక్కడే పుట్టి.. ఇక్కడే విద్యనభ్యసించి.. వ్యాపార రంగంలో విజయాలను సొంతం చేసుకున్న రాజేష్ శర్మ కు సర్వేలన్నీ అనుకూలంగా వస్తుండడంతో 52వ డివిజన్ నుంచి విజయం దాదాపు లాంచన ప్రాయం కానుంది. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, భారత సుప్రీం నరేంద్ర మోడీ ప్రగతి పాలన ప్రచార అస్త్రంగా జనంలోకి దూసుకెళ్తున్నాడు. ఈ మేరకు శుక్రవారం 52వ డివిజన్‌లో బిజెపి రాష్ట్ర నాయకులు కాసిపేట శివాజీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ఇస్తున్న నిధులతో తెలం



గాణలోని పురపాలక సంఘాల కార్యకలాపాలు జరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. ముఖ్యంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ విషయానికి వస్తే కేంద్రం ఇస్తున్న నిధులతో అభివృద్ధి చేయాల్సింది పోయి కూల్చివేతలు చేపడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని ఎత్తులు వేసినా, ఎన్ని అడ్డంకులు సృష్టించినా..రామగుండం బల్దియాలో మెజారిటీ స్థానాలను బిజెపి కైవసం చేసుకుంటుందని, 52 డివిజన్‌లో రాజేష్ కుమార్ శర్మ గెలుపును ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.

# 16వ డివిజన్‌లో బీజేపీ అభ్యర్థి గండి వసంత లక్ష్మి-సదానందం విజయం లక్ష్యంగా ప్రచారం

సూర్య యైటింక్లయిన్ కాలనీ

శుక్రవారం రోజున 16వ డివిజన్ పరిధిలో బీజేపీ అభ్యర్థి గండి వసంత లక్ష్మి – సదానందం పాల్గొని ప్రజలను కలిసి, రానున్న ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళలు రాజ్యలక్ష్మి, విజయ, అంబిక, జ్యోతి, సునీత, అనిల్ కుమార్, అఖిల్, కుమార్ పలువురు మహిళా బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన సీపీ అంబర్ కిషోర్ ఝా

సూర్య పెద్దపల్లి ప్రతినిధి

ఈ నెల 11వ తేదీన జరగనున్న మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లను శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పర్యవేక్షించారు. పెద్దపల్లి పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి, భద్రతా ఏర్పాట్లు, కేంద్రాల వద్ద సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తుపై అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రతి ఓటరు ఎటువంటి భయం లేకుండా, ప్రశాంతమైన వాతావరణంలో స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. మీ రక్షణ కోసం పోలీస్ యంత్రాంగం నిరంతరం అందుబాటులో ఉంటుంది అని ప్రజలకు భరోసా ఇచ్చారు. సిపి వెంట పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, ఏసీపీ జి. కృష్ణ, సీఐ కె. ప్రవీణ్ కుమార్, ఎస్సై జె. లక్ష్మణ్ రావు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# వాటర్ ట్యాంక్ చుట్టూ భారీగా పెరిగిన తుమ్మల తొలగింపు

సూర్య, సెంటినరీకాలనీ

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని రాంనగర్ ప్రాంతంలో వాటర్ ట్యాంక్ చుట్టూ పెరిగిన తుమ్మల తొలగింపు పను



లను శుక్రవారం సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు పరిశీలించారు. 5 లక్షల గ్యాలన్‌ల వాటర్ ట్యాంక్ చుట్టూ భారీగా పెరిగిన తుమ్మల పెరిగాయి. దీంతో జెసిబి యంత్రంతో వాటిని తొలగించడం జరిగింది. అదేవిధంగా సింగరేణి నర్సరీ నుంచి రాంనగర్ వరకు రోడ్డు వెంబడి పెరిగిన తుమ్మలు చెత్తాచెదారం తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ బత్తిని ప్రశాంత్, సెక్రటరీ గంగుల సంతోష్, స్థానిక నాయకులు బోగే సతీష్, సోమరపు కనకయ్య, సూత్రం నరేష్, సూత్రం శ్రీధర్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న మాజీ కౌన్సిలర్

సూర్య పెద్దపల్లి ప్రతినిధి

మున్సిపల్ ఎన్నికలకు ముందు బిఆర్ఎస్‌కు బిగ్ షాక్ తగిలింది. 6వ వార్డు మాజీ కౌన్సిలర్ పెద్ది గీతాంజలి వెంక



టేష్ గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పి హస్తం తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ పెద్దపల్లి మున్సిపాలిటీపై ఎగిరేది కాంగ్రెస్ జెండా అని, మెజార్టీ కౌన్సిలర్ స్థానాలను కైవసం చేసుకోబోతున్నామన్నారు. ఆర్యవైశ్యులందరూ ఏకతాటిపైకి వచ్చి కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో ఆర్యవైశ్య సంఘ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గంట రమేష్, మాదూరి వినోద్, ఇల్లందుల రజనికృష్ణమూర్తి, ఆర్యవైశ్య సంఘం నాయకులు మంచాల వరప్రసాద్, నార్ల నాగభూషణం, కొమురవెల్లి జయప్రకాష్, వెలిశాల రాజు, గిరి, సతీష్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన 7వ డివిజన్ బీఆర్ఎస్, సీపీఎం నాయకులు

## - మూడు రంగుల జెండా కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

సూర్య-గోదావరిఖని



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం పట్టణంలోని 7వ డివిజన్ కు చెందిన బీఆర్ఎస్, సిపిఎం నాయకులు పెద్ద ఎత్తున ఆ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేగోలపు రమాదేవి-శ్రీనివాస్ గౌడ్ (గంగ శ్రీను) సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో గోదావరిఖని పట్టణం జిఎం కాలనీ కాంగ్రెస్ నాయకులు బత్తుల పోచయ్య అధ్వర్యం లో బీఆర్ఎస్ నాయకులు జంగిలి రాజేష్, అనవేణి నాగరాజు, కొమురవెల్లి రాకేష్, సందే రాయమల్లు, కొంకటి కనకరాజుతోపాటు మరి కొంతమంది కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మూడు రంగుల జెండా పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అదే విధంగా సిపిఎం పార్టీ నుంచి ఆవునూరి సంజీవ్, అతని అనుచరులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ లో చేరగా వారిని కూడా ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఫిబ్రవరి 11 జరగబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఏడవ డివిజన్ నుంచి పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేగోలపు రమాదేవి శ్రీనివాస్ గౌడ్‌కు తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని కొత్తగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు ప్రకటించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్కర్సు ఆంజనేయులు, పుట్ట రమేష్, తాటికొండ అంజయ్య, పిచర శ్రీనివాస్, కొంద్ర వెంకన్న, గట్టేష్, పైడి, విజయ్, మల్లన్న తదితరులతో పాటు ఐఎన్టీ యుసి నాయకులు పాల్గొన్నారు. అనంతరం జిఎం కాలనీ నుండి సుమారు 500 మంది కార్యకర్తలు, మహిళలు రమాదేవి గెలుపు కోసం భారీ ఎత్తున ర్యాలీ చేపట్టారు. ఈ భారీ ర్యాలీ నేపథ్యంలో వేగోలపు రమాదేవి శ్రీను గెలుపు వన్ సైడ్ అయిపోయిందని పలువురు చర్చించుకోవడం కనిపించింది.

# విభిన్న రంగాల్లో మహిళలకు చక్కటి ఆదాయ మార్గాలు

## - కాకినాడలో కరీంనగర్ మహిళలకు అలంకరణ చేపల పెంపకంపై శిక్షణ
## - అభినందించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

సూర్య కరీంనగర్ ప్రతినిధి



మహిళలు విభిన్న రంగాల్లో ఉపాధి మార్గాలను ఎంచుకుని ఆర్థిక సాధికారత సాధించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.జిల్లా మత్స్య శాఖ సహకారంతో కరీంనగర్ మహిళా మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి చెందిన 19 మంది సభ్యులు అలంకరణ చేపల పెంపకం, ఉత్పత్తి రంగంలో ఆంధ్రప్రదేశ్ లోని కాకినాడలో గల రాష్ట్ర ఫిషరీస్ టెక్నాలజీ సంస్థలో మూడు రోజుల శిక్షణ పూర్తి చేసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని క్యాంపు కార్యాలయంలో కలిసి స్వయంగా తయారు చేసిన అక్వేరియం, అలంకరణ చేపను అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ మహిళలు కొన్ని రంగాలను మాత్రమే ఉపాధి మార్గాలుగా ఎంచుకుంటున్నారని, దీనివల్ల పోటీ ఎక్కువగా ఉంటుందని అన్నారు. విభిన్న రంగాల్లో చక్కటి ఉపాధి, ఆదాయ మార్గాలు ఎన్నో ఉన్నాయని తెలిపారు. అలంకరణ చేపల ఉత్పత్తి, పెంపకంలో మంచి డిమాండ్ ఉన్నందున కరీంనగర్ జిల్లా మహిళా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులను ఆంధ్రప్రదేశ్లోని కాకినాడలో శిక్షణకు పంపించి నట్లు తెలిపారు. అక్వేరియంలో పెంచుకునే అలంకరణ చేపల రకాలు, సంతాన ఉత్పత్తి విధానం, పెంపకం, ఆహారం, పెంచడానికి అనువైన నీరు, వాతావరణం వంటి విధానాలపై వీరు శిక్షణ పూర్తి చేసుకున్నారని తెలిపారు. అలంకరణ చేపలకు అందించాల్సిన ఆహారం స్వయంగా తయారు చేసే విధానం, అక్వేరియం తయారీ, చేపల ప్యాకింగ్ వంటి అనేక విషయాల్లో సంఘం సభ్యులు శిక్షణ పొందారని తెలిపారు. భవిష్యత్తులో వీరు సొంతంగా ఉపాధి అలంకరణ చేపల పెంపకం, ఉత్పత్తి ద్వారా మంచి ఆదాయ మార్గాలను పొందవచ్చని తెలిపారు. తద్వారా ఆర్థిక సాధికారత సాధించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి విభిన్న రంగాల్లో మరింత మందికి శిక్షణ ఇప్పించి మహిళల ఆర్థిక సాధికారతకు కృషి చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి విజయ భారతి, ఫీల్డ్ ఆఫీసర్ అశోక్, ఎఫ్.డి.ఓ మంజుల పాల్గొన్నారు.



### బూరుగుపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల

# విద్యాబోధనపై అర్జెడియస్ఈ సంతృప్తి

## - విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించిన పాఠశాల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ

సూర్య గంగాధర



పాఠశాల మౌలిక సదుపాయాలు, ఉపాధ్యాయ బోధన సంతృప్తి కరంగా ఉన్నాయని రీజనల్ జాయింట్ డైరెక్టర్ (పాఠశాల విద్యాశాఖ) K. సత్యనారాయణ రెడ్డి అన్నారు. గంగాధర మండలం బూరుగుపల్లి లోని జిల్లాపరిషత్, ప్రాథమిక పాఠశాలల ను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి గారి పరీక్ష పే చర్చ కార్యక్రమాన్ని విద్యార్థులతో కలిసి వీక్షించారు. 10వ తరగతి విద్యార్థులతో ముఖాముఖి చర్చ నిర్వహించి, వారి విద్యా స్థితిగతులను తెలుసు కున్నారు.తదుపరి అటల్ టింకరింగ్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, గ్రంథాలయం, విటమిన్ గార్డెన్ మరియు మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ, గ్రంథాలయ పుస్తకాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, టెక్స్ట్ బుక్స్ను ఎక్కువగా చదవాలని, స్నేహితులు, సోషల్ మీడియా మరియు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు.ఉపాధ్యాయులు కేవలం 10వ తరగతిపై మాత్రమే కాకుండా 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు సమగ్రంగా దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతి విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు. కార్యాలయ రికార్డులను పరిశీలించి, ఉపాధ్యాయులతో సమావేశమై పలు సూచనలు, సలహాలు అందిస్తూ పాఠశాల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.అదేవిధంగా పీస్ బూరుగుపల్లి పాఠశాలను కూడా సందర్శించారు. విద్యార్థులు బాగా చదువుతున్నారని, ఫౌండేషనల్ లిటరసీ, న్యూమరసీ స్థాయి మంచి స్థితిలో ఉందని ప్రశంసించారు. ఇంకా కొంత కృషి చేస్తే ఫలితాలు మరింత మెరుగవుతాయని సూచిస్తూ, విద్యార్థుల నమోదు (ఎన్రోల్మెంట్) పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.ప్రీ-ప్రైమరీ పాఠశాల చక్కగా నిర్వహించబడుతోందని, హై స్కూల్కు అనుబంధంగా ఉన్న ప్రాథమిక పాఠశాలలు భవిష్యత్తు విద్యా వ్యవస్థకు బలమని పేర్కొంటూ, వాటిపై నిరంతర శ్రద్ధ అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డా. యెలిగేటి మల్లికార్జున్,ఉపాధ్యాయులు నాగేష్, లక్ష్మిరాజం, జగదీశ్వర్ రెడ్డి, భూమయ్య, మంజుల, రాజమల్లయ్య, ప్రవీణలత, మల్లేశం,పీస్హెచ్ఎం లక్ష్మి, ప్రీ-ప్రైమరీ సిబ్బంది, పీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భారత్ టాక్సీ సహకార రంగంలో మరో కీలక మందడుగు...

## - మెంబర్ ఆలిండియా ఆథర్స్ కమిటీ కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ డాక్టర్ ఎస్ ఎల్ ఎన్ టి శ్రీనివాస్ వెల్లడి

సూర్య కరీంనగర్




భారత్ టాక్సీ అనేది దేశంలోనే తొలి సహకార ఆధారిత రైడ్-హైలింగ్ వేదికను 2026ఫిబ్రవరి 5న న్యూఢిల్లీ విజ్ఞాన్ భవన్లో కేంద్ర హోం, సహకార మంత్రివర్యులు అమిత్ షా ప్రారంభించినట్లు మెంబర్ ఆలిండియా ఆథర్స్ కమిటీ కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ డాక్టర్ ఎస్ ఎల్ ఎన్ టి శ్రీనివాస్ శుక్రవారం వెల్లడించారు. సహకార్ టాక్సీ కోఆపరేటివ్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నడిచే ఈ వేదిక,ఉబెర్,ఓలా వంటి ప్రధాన అగ్రిగేటర్లకు ప్రత్యామ్నాయంగా డ్రైవర్ యాజమాన్య మోడల్ను అందిస్తోంది. "సారథులు" అనే డ్రైవర్లు రోజుకు కేవలం 30రూపాయలు, (ఆటోలకు రూ.18) స్థిర చార్జీ చెల్లించి,మిగతా ఆదాయాన్ని తమవుగా ఉంచుకోవచ్చన్నారు. సర్జ్ ప్రైసింగ్ లేకుండా పారదర్శకమైన,స్థిరమైన ధరలు అందించబడతాయని డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు.అదనంగా డ్రైవర్లకు షేర్హోల్డర్ హక్కులు,డివిడెండ్లు, ఓటు హక్కులు లభిస్తాయి.రూ. 5లక్షల వ్యక్తిగత ప్రమాద బీమా,5లక్షల రూపాయల కుటుంబ ఆరోగ్య బీమా,రిటైర్మెంట్ సేవింగ్స్ వంటి సామాజిక భద్రతా ప్రయోజనాలు కల్పించబడ్డాయన్నారు."బైక్ దీదీ" కార్యక్రమం ద్వారా ఇప్పటికే 150కి పైగా మహిళా డ్రైవర్లు చేరారని,రియల్-టైమ్ ట్రాకింగ్, పోలీస్ సోస్ బటన్ వంటి భద్రతా సౌకర్యాలు కూడా ఉన్నాయన్నారు.ప్రస్తుతం ఢిల్లీ-ఎన్సీఆర్, అహ్మదాబాద్, రాజ్కోట్ ప్రాంతాల్లో విజయవంతమైన పైలట్ తర్వాత పూర్తి స్థాయి కార్యకలాపాలు ప్రారంభమయ్యాయినట్లు పేర్కొన్నారు.ప్రారంభ సమయంలోనే 3లక్షలకుపైగా డ్రైవర్లు,1లక్షకుపైగా వినియోగదారులు ఈ వేదికలో చేరారన్నారు. రాబోయే రెండు సంవత్సరాల్లో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు,ప్రధాన నగరాలకు విస్తరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఈ వివరాలను డా. ఎస్. ఎల్. ఎన్. టీ. శ్రీనివాస్ సభ్యులు,ఆల్ ఇండియా ఆథర్స్ గ్రూప్, సహకార మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం వెలువరించారు.

### రామడుగు రాయల్స్ జట్టును
## అభినందించిన మోతే శ్రీహరి

సూర్య రామడుగు

రామడుగు మండలం గోపాలరావుపేటలో శుక్రవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా గ్రేస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్లో రామడుగు రాయల్స్ జట్టు విజేతగా నిలిచింది. విజేతగా నిలిచిన రామడుగు రాయల్స్ జట్టుకు గంగాధర మోతేశ్రీహరి గంగాధర క్రికెట్ జెర్సీ లు స్పాన్సర్ టీం సభ్యులకు చేశారు.. టీం విజేతగా నిలవడం తో రామడుగు రాయల్స్ టీం తరుపున వారిని కలిసి వారికి చిరు సన్మానం చేశారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగపరుచు కోవాలి

- శుక్రవారం గ్రామ సభలో కలెక్టర్
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

సూర్య రామడుగు



కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రవేశ పెట్టిన శుక్రవారం గ్రామ సభ కార్యక్రమం రామడుగు మండలంలోని తిర్మలాపూర్ గ్రామంలో సర్పంచ్ మోడీ రవీందర్ అధ్యక్షతనజరిగిన సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూప్రతి శుక్రవారం అంగన్వాడీ కేంద్రాలలో గ్రామంలోని అన్ని శాఖలను అనుసంధానం చేసుకుంటూ సభ నిర్వహించాలని తెలిపారు.ముఖ్యంగా గర్భిణీ స్త్రీలుబాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రభుత్వం అందిస్తున్న విద్య వైద్యం అన్ని పథకాలను సద్వినియోగం చేసుకోవాలనితెలిపారు.ఈకార్య క్రమంలో స్థానిక సర్పంచ్ మోడీ రవీందర్ ఉప సర్పంచ్ కట్ల రాములు వార్డు సభ్యులు ఎంపీఓశ్రావణ్ కుమార్ జిల్లా వైద్యాధికారి వెంకట రమణ డిడబ్ల్యు ఓ సరస్వతి ఐసిడిఎస్ సూపర్ వైజర్ సుధారాణి గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ డిఈ కార్యాలయం మార్పు

సూర్య, హుజురాబాద్

హుజురాబాద్ పట్టణంలోని విద్యానగర్ లో ఉన్న విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్, కార్యాలయం బోర్నపల్లిలోని 33/11 కెవి సబ్స్టేషన్ లోని స్వంత భవనంలోకి మార్చడం జరిగిందని హుజురాబాద్ ట్రాన్స్ కో ఏఈ శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. హుజురాబాద్ డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులందరూ తమ అవసరాల నిమిత్తం సబ్ స్టేషన్లో ఉన్న కార్యాలయానికి రావాలని ఆయన కోరారు.

## అక్రిడిటేషన్ కార్డుల జారీకి ఆన్లైన్ దరఖాస్తులు ఆహ్వానం

- కలెక్టర్ పమేలా సత్పతి
- ఈ నెల 9 నుంచి ఆన్లైన్ లో దరఖాస్తులు సమర్పించాలి

సూర్య కరీంనగర్ ప్రతినిధి

సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో 2026-28 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్ పర్సన్, కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు.ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి గడువు ఈ నెల 28వ తేదీతో ముగియనున్నందున అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు.జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను జిల్లా పౌరసంబంధాల అధికారికి సమర్పించాలని సూచించారు.యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్ http://ipr.telangana.gov.in ద్వారా ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.జిల్లా స్థాయిలలో ఆన్ లైన్ దరఖాస్తులను ఈ నెల 9వ తేదీ నుంచి సమర్పించాలని తెలిపారు. అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

## స్వేచ్ఛగా ఓటింగ్ లో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం

- ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్

సూర్య రాజన్న సిరిసిల్ల.



స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఓటింగ్ జరగడంలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని జిల్లా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. మైక్రో అబ్జర్వర్ల శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి హాజరై మాట్లాడారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ కు ముందురోజు, పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాన్ని నిశితంగా పరిశీలించాలని, ఎన్నికలు జరిగిన తీరును పర్యవేక్షించి, అట్టి నివేదికను ఎన్నికల సాధారణ పరిశీలకులకు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. మైక్రో అబ్జర్వర్లకు కేటాయించిన పోలింగ్ కేంద్రంలోని పోలింగ్ సరళిని, ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలని, వారి విధులను పటిష్టంగా నిర్వహిస్తునే పోలింగ్ టీంలతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగుతోందా లేదా, ఎక్కడైనా ఏమైనా సమస్యలు ఉన్నాయా, ఎన్నికల నియమావళి అమలు, తదితర విషయాలను సూక్ష్మంగా పరిశీలించాలని ఆదేశించారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే సాధారణ పరిశీలకుల దృష్టికి వెంటనే తీసుకురావాలని సూచించారు.సమావేశంలో నోడల్ అధికారి మల్లిఖార్జున రావు, ట్రైనర్ మహేందర్ రెడ్డి, మైక్రో అబ్జర్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అవకాశం ఇస్తే సేవకులుగా పనిచేస్తా


## - 13వ వార్డు బీజేపీ అభ్యర్థి రెడ్డవేన లావణ్య - రాజు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ పట్టణంలోని 13వ వార్డులో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రెడ్డవేన లావణ్య -రాజు తనకు ఒకసారి అవకాశం ఇస్తే ప్రజల సేవకులుగా పనిచేస్తామని విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో, స్థానికంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నేతృత్వంలో పనిచేస్తూ వార్డు అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే పట్టణాలు అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్న రెడ్డవేన లావణ్య-రాజు, బండి సంజయ్ సహకారంతో 13వ వార్డును అన్ని రంగాల్లో ముందువరుసలో నిలుపుతానని భరోసా ఇచ్చారు. ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటూ నిస్వార్థంగా, నిజాయితీతో సేవలందిస్తానని చెప్పారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా సేవకునిగా పనిచేస్తానని, 13వ వార్డు ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ 24 గంటలు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈసారి తనను ఆదరించి గెలిపించాలని 13వ వార్డు ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.





# అభివృద్ధి పథంలో నడిపిస్తా.. అవకాశం ఇవ్వండి

## - 2వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కొలగని అనిల్

**సూర్య కరీంనగర్**

కాంగ్రెస్ ప్రభుత్వంలో కరీంనగర్ పట్టణంలోని 2వ వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తా ఒక్కసారి అవకాశం ఇచ్చి చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ పట్టణంలోని 2వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కొలగని అనిల్ ఇంటింటా ప్రచారం చేస్తూ ఓటును అభ్యర్థించారు. ఈ మేరకు పట్టణంలోని 2వ వార్డులో ఇంటింటా ప్రచారం చేస్తూ ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ముందుకు సాగారు. గత ప్రభుత్వాలు పట్టణప్రగతిని నిర్వీర్యం చేస్తే నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో నిధులు మంజూరీ చేస్తూ ప్రగతి పథంవైపు ముందుకు తీసుకెళుతున్నారని పేర్కొన్నారు. ప్రధానంగా వార్డులోని మౌళిక సదుపాయాలన్నింటి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తామని అన్నారు.చేతి గుర్తుకు ఓటు వెయ్యాలని ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి కొలగని అనిల్ వార్డు ప్రజల సమస్య మా సమస్యగా తీసుకొని సత్వరంగా పరిష్కారంకై కృషి చేస్తామని తెలిపారు.

# ప్రజా సేవకుడిగా అభివృద్ధే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్నా ఆశీర్వదించండి

**సూర్య కోరుట్ల రూరల్**




ఇరవై ఎనిమిదవ వార్డ్ అభ్యర్థిగా ప్రజా సంక్షేమం అభివృద్ధే ధ్యేయంగా ప్రజాసేవకుడిగా మీ ముందుకు వస్తున్నాను మీ అమూల్యమైన ఓటు వేసిఆశీర్వదించండి అంటూ వార్డులో గడపగడపకు ప్రచారం నిర్వహిస్తున్న బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి ప్రజల వద్దకు వెళ్లి వేడుకుంటున్నాడు,బిజెపితోనే అభివృద్ధి సాధ్యమని మోడీ ప్రభుత్వం సంక్షేమ దిశగా అడుగులు వేస్తుందని, అదే బాటలో నేనే నడుస్తానని ప్రజలు బిజెపికి ఓటు వేసి పట్టం కట్టాలని అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న మన వార్డును అభివృద్ధిపరిచి పట్టణంలో మన వార్డును అత్యున్నత స్థానంలో నిలబెడతానని ఓటర్ మహాశయులకు విన్నవిస్తున్నారని మీ అమూల్యమైన ఓటుతో ఒక్కసారి కౌన్సిలర్గా గెలిపించాలని ప్రచారంలో ప్రజలను కోరుతున్నారు. విజయం సాధిస్తే ప్రజాసేవకుడిగా మీ ముందు నిలబడతానని 28 వ వార్డు కౌన్సిలర్ బిజెపి అభ్యర్థి ముచ్చరాజశేఖర్, గడపగడపకు ప్రచారం నిర్వహిస్తున్నారు.

# 16వ డివిజన్‌లో భారీ స్పందనతో గండి భాగ్యలక్ష్మి - తిరుపతి ప్రచార కార్యక్రమం.

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**

ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రోజున 16వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులు గడ్డం భాగ్యలక్ష్మీతిరుపతి,జోరుగా ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఇంటింటా ప్రచారం నిర్వహించి ప్రజలను ప్రత్యక్షంగా కలసి కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని, చేతి గుర్తుకు ఓటు వేసి 16వ డివిజన్ల కార్పోరేటర్గా భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తాం..

## - 25వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రావికంటి వాసవి రాజ్ కుమార్

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పట్టణంలోని 25 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థి రావికంటి వాసవి రాజ్ కుమార్ దంపతులు మున్సిపాలిటీకి మూడోసారి ఎన్నికై హ్యాట్రిక్ నమోదు చేయడానికి బరిలో దిగారు గతంలో 29వ వార్డులో రెండుసార్లు గెలిచిన ఈ దంపతులు రిజర్వేషన్లు అనుకూలించక ప్రస్తుతం అధికార కాంగ్రెస్ పార్టీ ఆదేశాలతో 25 వ వార్డులో పోటీ చేస్తున్నారు గతంలో తాము గెలిచిన వార్డులో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు ఎలాంటి సమస్య ఎదురైనా అండగా ఉన్నామని తెలిపారు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు ఇప్పించడంలో నిజాయితీగా పని చేసి వారి అభిమానాన్ని పొందామని తెలిపారు ప్రస్తుతం 25 వ వార్డు సమస్యలపై తమకు అవగాహన ఉన్నదని వార్డు ప్రజల సమస్యలను పరిష్కరించడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో వార్డును అన్ని విధాల అభివృద్ధి చేసి చూ పిస్తామని తమకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ సహకారంతో అర్హులందరికీ రేషన్ కార్డులు పింఛన్లు ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయిస్తామని 24 గంటలు అందరికి అందుబాటులో ఉంటామని తమను ఆదరించాలని రావికంటి వాసవి రాజకుమారులు విజ్ఞప్తి చేశారు.

# 17 వ డివిజన్‌లో ఏసీ గుర్తుకు ఓటు వేయండి

## - భారీ మెజార్టీతో వేముల కవితా చంద్ర శేఖర్‌ను గెలిపించండి

## - అను మల్ల చంద్రమౌళి కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్, సామాజిక సేవలు

**సూర్య కొత్తపల్లి ;**



కొత్తపెల్లి 17వ డివిజన్ లో ఏసీ గుర్తుకు ఓటు వేయాలని వేముల కవితా చంద్రశేఖర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ సామాజిక సేవకులు అను మల్ల చంద్ర మౌళి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలు అనేక రకాలుగా చేస్తున్న వ్యక్తి వేముల చంద్రశేఖర్ కవిత అని వారి సేవలకు గుర్తుగా ప్రజలు వారికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. 17వ డివిజన్ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా ఆయన నిరంతరం అందుబాటులో ఉంటూ పని చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు పద్మశాలి సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 12వ వార్డులో ఎమ్మెల్యే ఇంటింటా ప్రచారం

**సూర్య చొప్పదండి**



చొప్పదండి పురపాలక సంఘం ఎన్నికలలో భాగంగా 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కాంగ్రెస్ పార్టీ బలపరచిన ముద్దం రాజేశ్వరి తిరుపతి గౌడ్ కు మద్దతుగా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, స్థానిక ఎమ్మెల్యే,, మేడిపల్లి సత్యశీ ఇంటింట ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండూ జోడు గుర్రాళ్ల పరుగులు పెడుతున్నాయని, కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులకు ఓటేసి చొప్పదండి పట్టణాన్ని అభివృద్ధి చేసే అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# "ఒక్కసారిఆశీర్వదించి" అవకాశం ఇవ్వండి.. "అభివృద్ధి" చేసి చూపిస్తా...

## - ప్రచారంలో దూసుకు వెళుతున్న49వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మహిళ అభ్యర్థిని పటేల్ పద్మశ్రీ శ్రీనివాసరెడ్డి.

**సూర్య కరీంనగర్**




"ఒక్కసారి ఆశీర్వదించి అవకాశం"ఇవ్వండి "అభివృద్ధి" చేసి చూపిస్తా అని కరీంనగర్ నగర పాలక సంస్థ 49వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మహిళ అభ్యర్థిని పటేల్ పద్మశ్రీ శ్రీనివాసరెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా శు క్రవారం కార్నర్ సమావేశాన్ని శ్రీరామ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పటేల్ పద్మశ్రీ శ్రీనివాస్ రెడ్డి ప్రజలను ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ 49వ డివిజన్లో ఉన్న కాలనీలలో విద్యుత్తు డ్రైనేజీలు ప్రతి ఇంటికి మంచినీరు సౌకర్యం సీసీ రోడ్లు తదితర సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నాకు ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే డివిజన్‌ను మరింత అభివృద్ధి చేసి నగరంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ప్రతిరోజు 49వ డివిజన్లో మహిళలు కాలనీవాసులతో కలిసి ఇంటింటి ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ గుర్తు చేయి గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రచారంలో ముందుకు దూసుకు వెళుతున్నారు.. ప్రతిరోజు ఉదయం నుండి రాత్రి వరకు ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలన్నీ పేదలందరికీ అందే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డివిజన్లోని సమస్యలన్నింటినీ ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ముందుంటానని హామీ ఇచ్చారు. కాలనీలోని సమస్యలను పరిష్కరించేందుకు ప్రతిరోజు ఉదయం ప్రజల వద్దకే పాలన కార్యక్రమం చేపడతానని హామీ ఇచ్చారు. ఇందుకు ప్రతి ఒక్క ఓటరు అధికార కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని 49వ డివిజన్ మహిళా అభ్యర్థి నైనా తనను (పటేల్ పద్మశ్రీ శ్రీనివాస్ రెడ్డి)ని గెలిపించాలని అభ్యర్థించారు.



## 12వ డివిజన్లో తిప్పారపు స్వప్న శ్రీనివాస్‌కు

# తిరుగులేని ఆదరణ...జననీరాజనం..

- జెట్ స్పీడ్ గా దూసుకెళ్తున్న ప్రచార పర్వం - గెలుపు ఖాయం అంటున్న ప్రజలు
- ఒక్క ఛాన్స్ ఇవ్వండి.. కార్పొరేటర్ గా గెలిపించండి.. - ఇంటి ముందు అభ్యర్థి..కంటి ముందు అభివృద్ధి..
- ఇదే మా నినాదం..- డివిజన్ ను అన్ని రంగాల్లో అత్యద్భుతంగా తీర్చిదిద్దుతాం..
- ప్రజల కష్ట సుఖాల్లో ఎల్లవేళలా వెన్నంటే ఉంటాం..
- కాంగ్రెస్ కార్పొరేటర్ అభ్యర్థిని తిప్పారపు స్వప్న శ్రీనివాస్..



**సూర్య కరీంనగర్**

కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో కరీంనగర్ లోని 12 డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థిని తిప్పారపు స్వప్న శ్రీనివాస్ ప్రజల్లో తిరుగులేని ఆదరణ లభిస్తోంది. వారి ప్రచారపర్వం జెట్ స్పీడ్ లా సాగుతోంది. ఎక్కడికి వెళ్లినా డివిజన్ ప్రజలు అక్కున చేర్చుకుంటున్నారు. కార్పొరేటర్ గా తప్పకుండా గెలిపిస్తామని ప్రజలంతా అండ గా నిలుస్తున్నారు. 12వ డివిజన్ నుంచి కాంగ్రెస్ కార్పొరేటర్ అభ్యర్థిగా తిప్పారపు స్వప్న శ్రీనివాసు బరిలోకి దిగారు. ప్రతిరోజు ఉదయం నుంచి రాత్రి వరకు డివిజన్ పరిధిలో విస్తృతంగా ప్రజల మధ్యనే ఉంటూ వినూత్న రీతిలో ప్రచారం సాగి స్తున్నారు. పక్కా ప్రణాళికతో డివిజన్ అభివృద్ధికి పాటుపడతామని పేర్కొంటున్నారు. ఇంటి ముందు అభ్యర్థి.. కంటి ముందు అభివృద్ధి అనే నినాదంతో ప్రజలతో మమేకమవుతున్నారు. ఎన్నికల్లో ఒక్క ఛాన్స్ ఇచ్చి చూడండి.. డివిజన్లో మార్పు చేసి చూపిస్తామని వారు హామీ ఇస్తు న్నారు. అదేవిధంగా గత కార్పొరేటర్ కంటే భిన్నంగా 12వ డివిజన్ ను కరీంనగర్ పట్టణం లోనే అత్యద్భుతంగా అన్ని రంగాల్లో తీర్చిదిద్దా మని స్పష్టం చేస్తున్నారు. ఇంటింటికి వెళ్తూ తమకు ఒకసారి ఛాన్స్ ఇచ్చి గెలిపించాలని ఆశీర్వదించాలని అండగా నిలవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల కష్టసుఖాల్లో ఎల్లవేళలా అండగా ఉంటామని పేర్కొంటున్నారు. శ్రీనివాస్ అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్నారు. డివిజన్ పరిధిలో ఇబ్బందుల్లో ఉన్నవారికి చేయూతను అందిస్తున్నారు. కరోనా సమయంలోను బాధితుల కు సహాయం అందించి ఉదారతను చాటుకున్నా రు. ప్రజల్లో మంచి పేరు సంపాదించుకున్నారు. స్వప్న భర్త తిప్పారపు శ్రీనివాసు కరీంనగర్ ఆర్టీసీ వన్ డిపో అద్దె బస్సుల యజమానుల సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. అదేవి ధంగా బొమ్మకల్ ఆటోనగర్ మినీ ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ డైరెక్టర్ గా పనిచేస్తున్నారు. దీంతోపాటు కరీంనగర్ పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం కన్వీనర్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రచార పర్వాన్ని రోజురోజుకు ఉధృతంగా నిర్వహిస్తున్నారు. డివిజన్ ప్రజల నుంచి స్వప్న శ్రీనివాస్ కు విశేష ఆదరణ లభిస్తున్నది. ప్రచారా నికి డివిజన్ ప్రజలు మహిళలు అభిమానులు కార్యకర్తలు వందలాదిమంది తరలివస్తున్నారు. తమ గెలుపు ఖాయమని స్వప్న శ్రీనివాస్ ధీమా వ్యక్తం చేస్తున్నారు.ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. డివిజన్లో అన్ని వర్గాల ప్రజలు అపూర్వంగా ఆదరణ చూపిస్తున్నారని వారు పేర్కొన్నారు.

## 12వ డివిజన్ ను అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దుతా..

**- కాంగ్రెస్ కార్పొరేటర్ అభ్యర్థిని తిప్పారపు స్వప్న శ్రీనివాస్..**



డివిజన్ ప్రజలు ఒక్క ఛాన్స్ ఇచ్చి గెలిపిస్తే అభివృద్ధి ఎట్లుంటదో చూపిస్తాం.. ఒక్క అవకాశం ఇచ్చి చూడాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రజల్లోనూ మంచి ఆదరణ లభిస్తుంది. మా పట్ల సానుకూలంగా ఉన్నారు. కచ్చితంగా విజయం సాధిస్తాం. డివిజన్ పరిధిలో ముఖ్యమైన చౌరస్తాలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం. చనిపోయిన బాధిత కుటుంబాలకు తన వంతు సహాయం అందిస్తాం. అదేవిధంగా రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకుంటాం. ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తాం. సీసీ రోడ్లు డ్రైనేజీల నిర్మాణానికి కృషి చేస్తాం. మంత్రులు పొన్నం ప్రభాకర్ శ్రీధర్ బాబు అడ్డూరి లక్ష్మణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్రావు సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ నేతలతో కలిసి డివిజన్ అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తాం అత్యధిక నిధులు మంజూరు చేయిస్తాం. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు చేయిస్తాం. రేషన్ కార్డులు ఇప్పిస్తాం. డివిజన్ పరిధిలో అవసరమైన చోటా సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణం తోపాటు తాగునీటి వసతి కల్పిస్తాం. డివిజన్ ప్రజలు అండగా నిలవాలి ఆశీర్వదించాలి అత్యధిక మెజార్టీతో కార్పొరేటర్ గా గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నాం..

## బిఆర్ఎస్ తోనే హుజురాబాద్ లో అభివృద్ధి సాధ్యం..

**- బిఆర్ఎస్ రైతు సంఘం నేత కొండాల్ రెడ్డి**



**22 సూర్య,హుజురాబాద్:**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, బిఆర్ఎస్ తోనే హుజురాబాద్ లో అభివృద్ధి సాధ్యమని బిఆర్ఎస్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడవల్లి కొండల్ రెడ్డి అన్నారు. శుక్రవారం హుజూరాబాద్ పట్టణంలోని పలు వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ విస్తృతశీ గా ఆయన ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. బిఆర్ఎ స్ చేసిన అభివృద్ధి, అమలు చేసిన పథకాలను ప్రజలకు వివరిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలోనే హుజురాబాద్ ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన హుజురాబాద్ కు చేసింది శూన్యం అన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాల్లో ఏ ఒక్క పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే తమ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని, హుజురాబాద్ మున్సిపల్ పై బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## ఒక్క మట్టి రోడ్డు కూడా లేకుండా అభివృద్ధికి నిధులు కేటాయిస్తాం

**- విస్తృత ప్రచారం చేస్తున్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**సూర్య కరీంనగర్**



మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ను గెలిపించి ఆశీర్వదిం చాల్డిందిగా కోరుతున్నారు. 62,17,8 డివిజన్లలో నాగసముద్రం సంధ్య,జక్కుల నాగరాణి,బండి మమత లకు మద్దతుగా గడప గడపకూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓటు అభ్యర్థించారు.రాబోయే రోజుల్లో ఇంకా అనేక పథకాలు అమలులోకి వస్తాయని అభివృద్ధి చేసి చూపిస్తామని గతంలో బిఆర్ఎస్ పాలకవర్గం అవినీతికి పాల్పడిందని బీజేపీ నాయకులు మాయమాటలు చెప్పడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని పేర్కొన్నారు. ప్రజల నుండి విశేష ఆదరణ లభిస్తున్నదని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయం అని నరేందర్ రెడ్డి అన్నారు.





# నగరపాలక సంస్థ ఎన్నికల్లో బీజేపీ దూకుడు

**- 42వ డివిజన్‌లో డోర్ టు డోర్ ప్రచారంలో మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు**

**సూర్య కరీంనగర్**

రానున్న నగరపాలక సంస్థ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కరీంనగర్ పట్టణంలోని 42వ డివిజన్‌లో భారతీయ జనతా పార్టీ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేసింది. ఈ సందర్భంగా మాజీ మేయర్, బీజేపీ సీనియర్ నాయకులు యాదగిరి సునీల్ రావు ఇంటింటా తిరుగుతూ డోర్ టు డోర్ ప్రచారంలో పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా స్థానిక ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడుతూ వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. బీజేపీ అధికారంలో ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వ సహకారంతో కరీంనగర్ నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సరఫరా, వీధిదీపాలు, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతులపై బీజేపీ ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి అవకాశం ఇస్తే కేంద్ర ప్రభుత్వ నిధులను తీసుకువచ్చి నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తామని యాదగిరి సునీల్ రావు హామీ ఇచ్చారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పారదర్శక పాలన అందించడమే బీజేపీ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో 42వ డివిజన్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళా నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఇంటింటా పార్టీ ప్రచారాన్ని కొనసాగించారు. స్థానిక ప్రజలు కూడా సమస్యలను నేరుగా నాయకులకు తెలియజేస్తూ ప్రచారానికి సహకరించారు.

## "ఒక్కసారి ఆశీర్వదించి" అవకాశం ఇవ్వండి..

# "అభివృద్ధి" చేసి చూపిస్తా...

**- ప్రచారంలో దూసుకు వెళుతున్న 22వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుండాటి శ్రీనివాసరెడ్డి.**

**సూర్య కరీంనగర్.**




"ఒక్కసారి ఆశీర్వదించి అవకాశం"ఇవ్వండి "అభివృద్ధి" చేసి చూపిస్తా అని కరీంనగర్ నగర పాలక సంస్థ 22వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుండాటి శ్రీనివాసరెడ్డిఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా గుండాటి శ్రీనివాస్ రెడ్డి ప్రజలను ఓటర్లను ఉద్దేశించిమాట్లాడుతూ 22వ డివిజన్లో ఉన్న కాలనీలలో విద్యుత్తు డ్రైనేజీలు ప్రతి ఇంటికి మంచినీరు సౌకర్యం సీసీ రోడ్లు తదితర సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నాకు ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే డివిజన్ ను మరింత అభివృద్ధి చేసి నగరంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ప్రతిరోజు 22వ డివిజన్లో మహిళలు కాలనీవాసులతో కలిసి ఇంటింటి ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ గుర్తు చేయి గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రచారంలో ముందుకు దూసుకు వెళుతున్నారు.. ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలన్నీ పేదలందరికీ అందే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డివిజన్లోని సమస్యలన్నింటినీ ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ముందుంటానని హామీ ఇచ్చారు. కాలనీలోని సమస్యలను పరిష్కరించేందుకు ప్రతిరోజు ఉదయం ప్రజల వద్దకే పాలన కార్యక్రమం చేపడతానని హామీ ఇచ్చారు. ఇందుకు ప్రతి ఒక్క ఓటరు అధికార కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని 22వ డివిజన్ అభ్యర్థి నైనా తనను (గుండాటి శ్రీనివాస్ రెడ్డి)ని గెలిపించాలని అభ్యర్థించారు.

# మోసం బీఆర్ఎస్.. బిజెపి నైజం..


**- అభివృద్ధి పేటెంట్ కాంగ్రెస్ ప్రభుత్వానిది.. - కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు పట్టం కట్టండి..**

**- కరీంనగర్ అభివృద్ధి చేసే బాధ్యత మాది..**

**- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు..**

**సూర్య, కరీంనగర్**

కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా ఓట్లు దండుకోవడానికి బీఆర్ఎస్ బిజెపి మోసపూరితంగా వ్యవహరిస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు మండిపడ్డారు. వారికి అభివృద్ధి చేయడం చేతకాదని ప్రజల నుంచి ఓట్లు వేయించుకోవడమే తెలుసు అని ఆరోపించారు. ప్రజలంతా బీఆర్ఎస్ బిజెపి పార్టీల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల్లో ఆయా పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులకు మద్దతుగా ఇంటింటా రాజేందర్రావు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కలిసి విజ్ఞప్తి చేశారు. 12 వ డివిజన్ లో తిప్పారపు శ్రీనివాస్ స్వప్న, 32 వ డివిజన్ లో మహమ్మద్ అబ్దుల్ ఆహాదు నవీద్, 39వ డివిజన్ లో వేముల శ్రీనివాస్ కు మద్దతుగా రాజేందర్రావు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేందర్రావు మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ కార్పొరేటర్ అభ్యర్థులకు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి చేస్తే బాధ్యత తాము తీసుకుంటామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ కార్పొరేటర్లు విచ్చలవిడిగా దోపిడీకి పాల్పడ్డారని భూములు కబ్జాలు చేశారని ఆరోపించారు. వందలాది కోట్లు అక్రమంగా సంపాదించారని బిజెపి నేతలది అదే పరిస్థితి అని విమర్శించారు. ఆయా డివిజన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులతో కలిసి రాజేందర్రావు భారీ ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డివిజన్లో ప్రజలు పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# మీ సేవకు... మరోసారి అవకాశం ఇవ్వండి

**- 27వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థిని తాళ్లపల్లి రజిత**

**సూర్య, హుజురాబాద్**

గతంలో వార్డు కౌన్సిలర్ గా మీ ఆదరాభిమానాలతో విజయం సాధించామని, మరోసారి మహిళలకు అవకాశం రావడంతో తాను మళ్లీ పోటీ చేస్తున్నానని, మీ సేవ కోసం ముందుకు వచ్చిన నన్ను ఆశీర్వదించాలని 27వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తాళ్లపల్లి రజిత - శ్రీనివాస్ గౌడ్ వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం వార్డులో తన భర్త మాజీ కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్తో కలిసి ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తాళ్లపల్లి రజిత, శ్రీనివాస్ లు మాట్లాడుతూ... గతంలో తన భర్త శ్రీనివాస్ గౌడ్ వార్డు ప్రజల ఆశీర్వాదంతో రెండుసార్లు కౌన్సిలర్ గా విజయం సాధించి ప్రజలకు సేవలు అందించారని, మహిళకు అవకాశం రాగా తాను సైతం మీ అభిమానంతో విజయం సాధించి వైస్ చైర్పర్సన్ పదవిని అధిష్టించాలని అన్నారు. ప్రభుత్వం మహిళలకు ఈ వార్డులు కేటాయించడంతో తాను బరిలో ఉన్నానని ఆమె తెలిపారు. తన భర్త శ్రీనివాస్ గౌడ్ క్రీడాకారుడుగా ఈ



ప్రాంత ప్రజలకు సుపరిచితుడని, ఇప్పటి వరకు 15 సంవత్సరాలుగా ప్రజాసేవలో అంకితమైన తమ కుటుంబం మరొకసారి ప్రజాసేవకై పోటీ చేస్తున్నామని అన్నారు. 27వ వార్డులో ప్రజలకు నిరంతరం తన భర్త తాను అందుబాటులో ఉంటూ ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా ముందుంటామని అన్నారు. కేవలం ఎన్నికల సమయంలోనే కాకుండా 365 రోజులు ప్రజాసేవకు మా కుటుంబం అంకితమైన విషయం మీ అందరికీ తెలిసిందే అన్నారు. ఎల్లప్పుడూ వార్డు ప్రజలతో కలిసి ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పరిష్కారం చేయడంలో నా భర్త శ్రీనివాస్ గౌడ్ ఉన్నాడన్న విషయం వార్డు ప్రజలతో పాటు హుజురాబాద్ పట్టణ ప్రజలందరికి తెలుసని అన్నారు. రాజకీయపరమైన కార్యక్రమాలతో పాటు క్రీడల పట్ల కూడా ఆసక్తి ఉన్నతల భర్త శ్రీనివాస్ క్రీడాల అభివృద్ధి కోసం... క్రీడాకారుల శ్రేయస్సు కోసం కృషి చేసిన విషయం ఈ ప్రాంత క్రీడాకారులతో పాటు ప్రజలకు తెలుసని ఆమె అన్నారు. ఏ పనైనా తాము చేస్తూ ఇతరు లకు చెప్పే పద్ధతి తమ దంపతులదని, అందుకే తన భర్త శ్రీనివాస్ క్రీడాకారుడుగా పేరుందాడని, అలాగే తమ కూతుళ్లు కూడా క్రీడాకారులుగా మంచి పేరు పొందారని అన్నారు. చిన్న మచ్చలేని రాజకీయ జీవితం మాదని, కొంత మంది మాదిరిగా ఎన్నికల సమయంలో పోటీ చేయడం, ఓడిపోతే తిరిగి ప్రజలకు దూరంగా ఉండటం కొంత మంది చేస్తారని, కానీ తమ కుటుంబం ఎల్లప్పుడూ ప్రజాసేవలో అందుబాటులో ఉంటూ ప్రజలకు మేలు అన్నారు. 27వ వార్డు ప్రజలు మరొకసారి తనను కౌన్సిలర్ గా గెలిపించాలని తాళ్లపల్లి రజిత విజ్ఞప్తి చేశారు.

# మహిళల ఆశీస్సులతో బండ సింధుజ విజయం ఖాయం

**- సింధుజకు బ్రహ్మరథం పడుతున్న వార్డు ప్రజలు**

**సూర్య, హుజురాబాద్**

కొత్తగా రాజకీయాల్లోకి విద్యావంతురాలు అయిన మహిళ బండ సింధుజ ఆరంగేట్రం చేయడంతో ఆమె ప్రయత్నానికి మహిళల ఆశీస్సులు తోడు కావడంతో విజయం ఖాయంగా మారింది. హుజురాబాద్ మున్సిపాలిటీలోని 6వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బండ సింధుజ పోటీకి దిగింది. ఆమె తండ్రి బండ శ్రీనివాస్ 40 సంవత్సరాలుగా రాజకీయ జీవితంలో క్యాబినెట్ ర్యాంకు హోదాతో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా రెండుసార్లు, ఎంపిటిసిగా, బిఆర్ఎస్ లో రాష్ట్రస్థాయి పదవులు పొందారు. అలాంటి కుటుంబం నుండి చదువుకున్న విద్యావంతురాలు రాజకీయాల్లోకి రావడం శుభ పరిణామం అని పలువురు అంటున్నారు. తండ్రికి తగ్గ తనయగా సింధుజ వార్డుల్లో ప్రచారం ముమ్మరంగా చేస్తున్నారు. ఇంటింటికి వెళ్లి కొత్త తరాన్ని ప్రోత్సహించాలని, చదువుకున్న వారికి స్థానం ఇస్తే మంచి పరిపాలన వస్తుందని ప్రజలకు వివరిస్తున్నారు. తన తండ్రి బండ శ్రీనివాస్ గెలుపు, ఓటములకు కృంగిపోకుండా ప్రజాసేవలోనే ఉండడం ఆయన ప్రజల కోసం నమ్ముకున్న వారి కోసం కష్టపడడం చూసి తాను కూడా రాజకీయాల్లోకి రావాలని అనుకున్నానని సింధుజ వివరిస్తుంది. తోటి మహిళలతో కలిసి ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి ఓట్లు అడుగుతుండడంతో మహిళలు ఆమె పట్ల ఆకర్షితులవుతున్నారు. మంచి కుటుంబం నుండి వచ్చిన విద్యావంతురాలు అయిన సింధుజ కలుపుకోలుతనాన్ని చూసి ప్రజలు ఇలాంటి వ్యక్తులు నాయకులయితే ప్రజలకు సేవలు సులభం అవుతాయని భావిస్తున్నారు. కౌన్సిలర్ గా సింధుజ విజయం సాధించిన తర్వాత చైర్పర్సన్ గా పోటీకి అవకాశం ఉంటుందని, అందువల్ల ఆమెను గెలిపించుకోవాలని వార్డు ప్రజలు భావిస్తున్నారు. చురుకుగా ప్రచారంలో పాల్గొంటూ అందరితో కలివిడిగా ఉంటున్న సింధుజ విజయం ఖాయంగా తెలుస్తుంది.





# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తాం..

**- 44 డివిజన్ వార్డు ఎఐఎఫ్‌బి పార్టీ అభ్యర్థి తుముల వజ్రమ్మ - జనార్దన్**

**సూర్య, కరీంనగర్**

కరీంనగర్ పట్టణంలోని 44వ డివిజన్ అభివృద్ధి పథంలో నడిపిస్తా ఒక్కసారి అవకాశం ఇచ్చి సింహం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ పట్టణం లోని 44వ డివిజన్ ఎఐఎఫ్బి పార్టీ అభ్యర్థి తుముల వజ్రమ్మ - జనార్దన్ ఇంటింటా ప్రచారం చేస్తూ ఓటును అభ్యర్థించారు. ప్రధానంగా వార్డులోని మౌళిక సదుపాయాలన్నింటి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తామని అన్నారు.






# 28వ వార్డులో విజయానికి చేరువలో దాసి కుమారస్వామి

**- కుమారస్వామి కి పెరుగుతున్న ఆదరణ**

**సూర్య, హుజురాబాద్**

రాజకీయాల్లో కొత్త తరం, విద్యావంతులు రావాలన్న కేసిఆర్ పిలుపు మేరకు విద్యావంతుడు, 10 మందికి ఉపాధి కల్పించే వ్యక్తి, మృదుభాషి దాసి కుమారస్వామి మొదటిసారిగా ప్రజాసేవ చేయడానికి ముందుకు రావడంతో ఆయన పట్ల ప్రజలలో ఆదరణ పెరుగుతుంది. హుజురాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 28వ వార్డులో త్వరలో జరిగే ఎన్నికల్లో మొదటిసారిగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిలుపు మేరకు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా దాసి కుమారస్వామి ముందుకు వచ్చారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సైతం కొత్తతరాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కుమారస్వామికి టికెట్ ఇచ్చారు. మృదుభాషి, వివాదారహితుడైన కుమారస్వామి వ్యక్తిత్వం హుజురాబాద్ ప్రాంత ప్రజలకు తెలిసినందున వార్డు ప్రజలు ఆయన పట్ల అభిమానం కనబరుస్తున్నారు. కరుణశ్రీ ఆసుపత్రి అధినేతగా ఈ ప్రాంత ప్రజలకు సేవలను అందించారు. వార్డులో ఆయన ప్రచారం కోసం ఇంటింటికి వెళ్లి తాను పరిచయం చేసుకుంటూ తాను పదవులపై ప్రేమతో రాజకీయాలకు రాలేదని, సేవ చేయడానికి వచ్చారని ఆయన తెలిపారు. కుమారస్వామి చెప్తున్న తీరు ఆయన నిజాయితీని వార్డు ప్రజలు గుర్తించి ఆయనకు మద్దతునిస్తున్నారు. కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన దాసి కుమారస్వామికి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూడడంతో ఆయన విజయం ఖాయమని రాజకీయ పండితులు అంటున్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ జాప్యానికి సీనియర్ నాయకులే కారణం.

### - జగిత్యాల ప్రజల చిరకాల కోరిక యావర్ రోడ్డు విస్తరణ.

### - సీనియర్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించడం సరికాదు. - ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్.

**సూర్య జగిత్యాల**

యావర్ రోడ్డు విస్తరణ జగిత్యాల ప్రజల చిరకాల కోరిక అని దాని నెరవేర్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణ మోతే రోడ్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 2021 లో జగిత్యాల పట్టణం లో 12 జోన్ల ను 121 సర్వే నంబర్ లు మార్పు జరిగిందన్నారు. యావర్ రోడ్డు పక్కన సముదాయాలను రెసిడెన్షియల్ ,కమ్యూనికేషన్ జోన్ నుండి కమర్షియల్ జోన్ గా మార్పిడం జరిగిందనీ తెలిపారు. కోరుట్ల మెట్పల్లి లో 100 ఫీట్లు చేసిన 27 ఏండ్ల తర్వాత 2024 లో సీనియర్ నాయకులు కలెక్టర్ కు ఉత్తరం రాశారని గుర్తు చేశారు. గతంలో జీవన్ రెడ్డి మంత్రి గా ఉండి ఎందుకు చేయలేదనీ ఎమ్మెల్యే ప్రశ్నించారు. ట్రాన్స్ ఫర్ ఆఫ్ డెవలప్మెంట్ రైట్స్ లో భూమి కోల్పోతున్న యజమానులకు టి డిఆర్ ద్వారా నష్టపరిహారం చెల్లిస్తారనీ తెలిపారు.




2023 లో 100 ఫీట్లు జీవో ను, టిడిఆర్ అంశాన్ని ముఖ్యమంత్రి,సలహాదారు వేం నరేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా హామీ ఇచ్చారన్నారు. అధికార పార్టీ అండతో అభివృద్ధి సాధ్యం అవుతుందనీ అధికార పార్టీ మద్దతు ఇచ్చే అభ్యర్థులకే ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. గుమ్లాపూర్ సభలో ముఖ్య మంత్రి యావర్ రోడ్డు విస్తరణ , ఇంటిగ్రేడ్ స్కూల్ ,కేంద్రీయ విద్యాలయం ,మినీ స్టేడియం కు వాలంతరి స్థలం ఇస్తామని హామీ ఇచ్చారని అన్నారు గతంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేసి,నిర్మాణం జాప్యం కావడానికి సీనియర్ నాయకులు కారణం కాదా అని ప్రశ్నించారు.

కాంట్రాక్టర్ లపై ప్రెస్ మీట్ లు పెట్టి అభివృద్ధి కి అడ్డం పడే వ్యక్తిత్వం తనది కాదన్నారు. సీనియర్ నాయకులు ఇష్టా రీతిన మాట్లాడుతున్నారు ప్రజలను తప్పు దోవ పట్టించడం తగదనీ హితవు పలికారు. మంత్రులు ఎమ్మెల్యేల వద్ద పనులు చేయించుకొని ప్రభుత్వం తో కలిసి ప్రజలకు పనిచేసే కౌన్సిలర్ లను గెలిపించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందనీ ఆలోచన చేయాలని కోరారు. యావర్ రోడ్డు విస్తరణ హామీ ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి కి జగిత్యాల జిల్లా,నియోజకవర్గ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు ఎమ్మెల్యే సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో నాయకులు గట్టు సతీష్, దామోదర్ రావు, గోలీ శ్రీనివాస్, సురేందర్ రావు, రౌతు గంగాధర్, చెట్పల్లి సుధాకర్, కోల శ్రీనివాస్, గోడిసెల గంగాధర్, బ్రహ్మాండభేరి నరేష్, రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాసరావు, ఢిల్లీ రామారావు, బోనగిరి నారాయణ, బొడ్ల జగదీష్, రమణ రావు, తదితరులు పాల్గొన్నారు.



# ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తాం

### - గత పాలకుల సమర్థత వల్లే అంతర్గత రోడ్లు అభివృద్ధి జరుగలేదు

### - ఉల్లెంగుల సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**సూర్య తిమ్మాపూర్**

రామకృష్ణకాలని గ్రామంలో 20 రోజుల క్రికెట్ పోటీలు ఉల్లెంగుల సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండలంలోని అన్ని గ్రామాల యువకుల సమన్వయంతో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ను ఈరోజు ప్రారంభించారు. తిమ్మాపూర్ మండలంలోని రామకృష్ణకాలని గ్రామంలో 20 రోజుల పాటు జరగనున్న ఈ క్రికెట్ టోర్నమెంట్కు ట్రస్ట్ సభ్యులు ఉల్లెంగుల నవీన్ టాస్ వేసి అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఉల్లెంగుల నవీన్ మాట్లాడుతూ యువతను క్రీడల వైపు ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ టోర్నమెంట్ను నిర్వహిస్తున్నామని తెలిపారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని అన్నారు. తిమ్మాపూర్ మండలంలోని అన్ని గ్రామాల యువకులు ఈ పోటీల్లో పాల్గొనడం ఆనందకరమని పేర్కొన్నారు. క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించేందుకు స్థానిక గ్రామ పెద్దలు, యువత కమిటీ సభ్యులు సహకారం అందిస్తున్నారని తెలిపారు. ఈ టోర్నమెంట్ ద్వారా గ్రామీణ యువత ప్రతిభ వెలుగులోకి రావాలని, భవిష్యత్తులో జిల్లా స్థాయి పోటీలకు దారి తీయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉల్లెంగుల సేవా ట్రస్ట్ సభ్యులు, క్రీడాభిమానులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళి ఉల్లంఘనలపై కఠినంగా వ్యవహరించాలి.

### - ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఎన్నికల నిర్వహణ.

### - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్.


**సూర్య జగిత్యాల**

మున్సిపల్ ఎన్నికలు శాంతియుత వాతావరణం లో నిర్వహించేందుకు అవసరమైన అన్ని రకాల భద్రతా ఏర్పాట్లను చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తీసుకోవలసిన భద్రతా చర్యలపై డీఎస్పీలు, ఇన్స్పెక్టర్లు, మున్సిపల్ ఎన్నికలు ఉన్న పోలీస్ స్టేషన్లకు చెందిన ఎస్.ఐ లతో శుక్రవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్నికల నిర్వహణలో పోలీస్ శాఖ పాత్ర, ఎన్నికల ప్రవర్తన నియమావళి కఠిన అమలు, పోలింగ్ కేంద్రాల వద్ద చేపట్టవలసిన భద్రతా ఏర్పాట్లు, క్రిటికల్, సున్నిత ప్రాంతాల పర్యవేక్షణ, పోలింగ్ రోజు తీసుకోవలసిన ముందస్తు భద్రతా చర్యలు, ఓట్ల లెక్కింపు జరిగే కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. జగిత్యాల జిల్లావ్యాప్తంగా 5 మున్సిపాలిటీల పరిధిలో



మొత్తం 136 వార్డులకు మున్సిపల్ ఎన్నికలు నిర్వహించబడనున్నాయని, ఇందుకోసం 379 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ రోజున శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఎన్నికల నియమావళికి విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. అక్రమ మద్యం, నగదు, ఉచితాల పంపిణీ వంటి అంశాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని,

సర్ప్రైజ్ వాహన తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి అధికారి తమ మున్సిపల్ పరిధిలో ఉన్న పోలింగ్ లొకేషన్లు, పోలింగ్ కేంద్రాలు, రూట్ మొబైల్ బందోబస్తు వివరాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల వద్ద తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్త చర్యలు, పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు, అదనపు బలగాల మోహరింపు వంటి అంశాలపై స్పష్టమైన సూచనలు చేశారు. ఎన్నికల సందర్భంగా గతంలో నేరాలకు పాల్పడిన నేరస్తులు, రౌడీ షీటర్లు, ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై నిరంతర నిఘా ఉంచి బైండోవర్ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఎస్పీలు వెంకటరమణ, రఘు చందర్, రాములు, ఇన్స్పెక్టర్లు ఆరిఫ్ అలీ ఖాన్, అనిల్ కుమార్, సురేష్, కరుణాకర్, రామ్ నరసింహా రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సైదులు, వేణు, ఎస్.ఐలు పాల్గొన్నారు.




# ముఖ్యమంత్రి వెలమ జాతికి బహిరంగ క్షమాపణ చెప్పాలి.

### - ప్రధాన కార్యదర్శి సురభి గాంధీ రావు

**సూర్య సిరిసిల్ల టౌన్**

రాజకీయ లబ్ది కోసం పార్టీనో..వ్యక్తినో వాడుకుంటే తమకేమి అభ్యంతరం లేదని,కులమును వాడుకొని కించపరిస్తే ఊరుకునే ప్రసక్తి లేదని వెలమ సంక్షేమమండలి రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి సురభి గాంధీ రావు,ఆల్ ఇండియా అసోసియేషన్ ఉపాధ్యక్షుడు తాండ్ర శ్రీనివాసరావు ఘాటుగా స్పందించారు.సిరిసిల్ల వెలమ సంక్షేమ మండలి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో రెండు రోజుల క్రితం మిర్యాలగూడ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెలమల జాతిని కించపరుస్తూ మాట్లాడిన నీచమైన మాటల్ని తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోతి జాతి నుండి మనిషి ఉద్భవించాడు కానీ రేవంత్ రెడ్డి ఇంకా అక్కడే ఉన్నట్టు నీచాతి నీచంగా జాతి ఉద్దేశించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు.చదువు చెప్పిన ఉపాధ్యాయులే రేవంత్ రెడ్డి భాషను చూసి బాధపడుతున్నారని అన్నారు.ఒక వ్యక్తి గురించి లేద ఒక పార్టీ గురించి ఇష్టం వచ్చినట్టు మాట్లాడుకుంటే తమ ఎలాంటి ఇబ్బంది లేదని, మా సమాజం,జాతి గురించి మాట్లాడితే సహించేది లేదని అన్నారు.వెలమజాతి పౌరుషం గల జాతి అని కాంగ్రెస్ పార్టీలో వెలమజాతికి సంబంధించిన అనేకమంది ఉత్తండులు ఉన్నారని వారు ఎవరు కూడా ఏ ఇతర వర్గాన్ని ఉద్దేశించి అసభ్యంగా మాట్లాడలేదని రేవంత్ రెడ్డి తన రాజకీయ స్వార్థం కోసం జాతి గురించి మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు.వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెలమజాతికి బహిరంగ క్షమాపణ చెప్పాలని లేకుంటే భవిష్యత్ పోరాటానికి సిద్ధమవుతామని వారు హెచ్చరించారు.ఈ విలేకరుల సమావేశంలో మీచినేని శ్రీనివాసరావు,వంశీ కృష్ణారావు,నాయిని వెంకటేశ్వరరావు,సంకినేని రామ్మోహన్,మోహన్ రావు,నాయిని జగన్మోహన్రావు,దేవనపల్లి రామారావు,జలగం అనిల్,సకినేని శ్రీకాంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేగా ఉన్నంతకాలం పద్మశాలీలకు అండగా ఉంటా...

### - ఎమ్మెల్యే కేటి రామారావు

**సూర్య సిరిసిల్ల టౌన్**

తాను ఎమ్మెల్యేగా ఉన్నంతకాలం పద్మశాలీలను బెదిరింపులకు పాల్పడితే ఊరుకునే ప్రసక్తి లేదని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు హెచ్చరించారు.ఎన్నికల్లో ఓట్లు వేయకుంటే బిల్లులు ఆపేస్తామని కాంగ్రెస్ నేతలు బెదిరింపులకు పాల్పడితే ఊరుకోమని హెచ్చరించారు.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సిరిసిల్ల పట్టణంలోని పలు వార్డులలో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ప్రచారాన్ని నిర్వహించారు.పలు వార్డులను చౌరస్తాల వద్ద సమావేశాలు ఏర్పాటు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే కొత్తగా వచ్చేది ఏమీ లేదన్నారు.కాంగ్రెస్ కు ఓటు వేస్తే సిరిసిల్ల జిల్లా తీసేస్తారని అన్నారు. గులాబీ కంచుకోట సిరిసిల్లాని ఈ ఎన్నికల్లో రుజువు చేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్,బిజెపిలు తెలంగాణకు చేసింది ఏమీ లేదన్నారు.ఇచ్చిన హామీలను అమలుపరచడంలో వైఫల్యాలతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ మోసం చేస్తున్నదన్నారు.మరోవైపు కుల మతాల పేరుతో ఓట్లు అడుగుతూ బిజెపి ఎన్నికలప్పుడు ఓట్లు వేయించుకుంటుందని అన్నారు.ఈ రెండు పార్టీలకు మున్సిపల్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ కి ఓటు వేసి కేసీఆర్ ని మరోసారి సీఎం చేసుకునే ప్రస్థానాన్ని ప్రారంభించాలన్నారు.ఆరు గ్యారెంటీలు ,కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు కావాలంటే ఆ పార్టీని ఓడించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన



హామీలు ముఖ్యంగా నాలుగు వేల పెన్షన్,ఆసరా పెన్షన్ నుంచి మొదలుకొని రైతు భరోసా,కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్,తులం బంగారం రావాలన్నా ఖచ్చితంగా ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకం గా ఓటు వేయాలని,అప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాల పైన ప్రజలు కోపంగా ఆగ్రహంగా ఉన్నారన్న విషయాన్ని తెలుసుకుంటుందన్నారు.

# బిజెపి అభ్యర్థులను కౌన్సిలర్లుగా గెలిపించాలి

## - బీజేపీ నాయకులు కొండా లక్ష్మణ్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఈనెల 11వ తేదీన జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జగిత్యాల లోని 50 వార్డులలో బిజెపి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని బిజెపి నాయకుడు కొండా లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం జగిత్యాల పట్టణంలోని1 ,27,28 వార్డు లో అభ్యర్థుల తరఫున విస్తృతంగా ప్రచారం నిర్వహించిన కొండ లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి అనేది పూర్తిగా ఆగిపోయింది. ఏమైనా అంతో ఇంతో అభివృద్ధి జరుగుతుంది అంటే అది కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇస్తున్న నిధుల ద్వారా మాత్రమే జరుగుతుంది. రాష్ట్రం ఒక్క రూపాయి కూడా నిధులు ఖర్చు చేయడం లేదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించుకొని జగిత్యాల మున్సిపల్ ను అభివృద్ధి వైపు తీసుకెళ్లాలి. మా అభ్యర్థులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ వార్డు సమస్యల పరిష్కారానికి పాటుపడతారు. జగిత్యాల శాసనసభ్యులు ఏ పార్టీలో ఉన్నారు ఆయనకే తెలియడం లేదు అన్నారు. ఇప్పుడు ఆయన ఏ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం చేస్తున్నారు అనే విషయం ను ప్రజలందరూ గమనిస్తున్నారు. భారతీయ జనతా పార్టీ జగిత్యాలలో 50 వార్డులో ఉంటే అందులో 29 వార్డులు మహిళలకు



కేటాయించింది కాబట్టి మహిళలందరూ భారతీయ జనతా పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కొండ లక్ష్మణ్ అన్నారు.

### మామిడి తోటలోని పరిశీలించిన ఉద్యానవన గడ్డం షాంప్రసాద్

**సూర్య కోరుట్ల రూరల్**




కోరుట్ల మండలంలోని పలు గ్రామాల్లోని మామిడి తోటలను జిల్లా ఉద్యానవన అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ సందర్శించడశీ జరిగింది. ఈ సంవత్సరం వాతావరణ పరిస్థితులు మామిడి తోటలకు అనుకూలంగా ఉండడం వలన జగిత్యాల జిల్లా మామిడి రైతులు అప్రమత్తంగా ఉండి ముందస్తుగా సస్యరక్షణ చర్యలు, సకాలంలో పురుగు మందులు స్ప్రే చేయడం మరియు సమయానుకుల నీటి తడులు ఇవ్వడం వలన మామిడితోట లలో విపరీతంగా పూత రావడం జరిగింది, ప్రస్తుతం తెల్ల పూత దశ నుండి నల్ల పూత దశకు చేరుకుని మడిపోయిన పూత రాలిపోయి జొన్న గింజ సైజ్ లో మామిడి పిందెలు కనబడతాయి, అధిక పూత రావడం వలన పూత రాలడం సహజంగానే జరుగుతుంది, కావున రైతులు ఈ విషయంలో దిగులు చెందవద్దని తెలిపారు, కొన్ని తోటలలో పచ్చి పూత దశలో అధికంగా నీరు పారించిన తోటలలో తేనేమంచు పురుగు కనబడుతోంది, అదే విధంగా గాలి చొరబడకుండా విపరీతంగా పూత రావడం వలన దోమ ఉధృతి కూడా ఉంటుంది వీటి నివారణకు చీవవఎ బశ్రీతీఖ వేపనూనె 10000గ్రావీ,లీటరు నీటికి 1 ఎశ్రీ చొప్పున , టోల్బెన్ పైరేడ్ 1 ఎశ్రీ మరియు ప్రొపైకొనజోల్ 1 ఎశ్రీ మరియు ప్లానోపిక్స్ 0.2 ఎశ్రీ చొప్పున కలిపి పూత రాలకుండా చేసుకోవాలని తెలపడం జరిగింది, ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి శ్యామ్ ప్రసాద్ , కోరుట్ల హెచ్ ఈ ఓఅన్వేష్ , అభ్యుదయ రైతు మిట్టపల్లి ప్రతాప్ రెడ్డి గారు పాల్గొన్నారు.

# అధికార పార్టీ తోనే అభివృద్ధి సాధ్యం

## - కాంగ్రెస్ ఇంచార్జి ఒడితల ప్రణవ్

**సూర్య జమ్మికుంట**

కాంగ్రెస్ అంటే సంక్షేమానికి మారుపేరని,ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమాన్ని ప్రజలకు చేరవేయడంలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడం ద్వారా మరింతగా గడప,గడపకు చేరవేస్తామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శుక్రవారం జమ్మికుంట పట్టణంలోని 7,8 వార్డులలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా ఇంటి ఇంటి ప్రచారాన్ని నిర్వహించారు.ప్రచార సమయంలో కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను,వాటి ద్వారా ప్రజలకు ఎంత మేలు జరుగుతుందో ప్రజలకు వివరించారు. జమ్మికుంట,హుజూరాబాద్ మున్సిపాలిటీల అభివృద్ధి తన బాధ్యత అని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అభ్యర్థులు పొనగంటి మధు ములుగురి సదానందం తో పాటు జమ్మికుంట పట్టణ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# జగిత్యాల జిల్లా రా రైస్ మిల్ ప్రెసిడెంట్ గా పోచమ్మల ప్రవీణ్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా రా రైస్ మిల్ ప్రెసిడెంట్గా పోచమ్మల ప్రవీణ్ కుమార్ ఎన్నికయ్యారు. శుక్రవారం జగిత్యాలలోని పుల్లూరినారాయదాస్ ఆశ్రమం లో జరిగిన మిల్లర్ల సమావేశంలో ఏక గ్రీవంగా తీర్మానం చేసారు. ప్రధాన కార్యదర్శిగా రాచకొండ విజయ్, కోశాధికారిగా నాగేందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గా ఇరుకుల్లా విక్రమ్, ఆనంతులు శ్రీధర్, జాయింట్ సెక్రటరీ గా సురేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి,బట్టు ప్రవీణ్, పెద్ది శ్రీరాములు, ఆనంతులశ్రీధర్,నాగమల్ల గంగాధర్, పెరుక శ్రీనివాస్, పలువురు మిల్లర్లు పాల్గొన్నారు



### దమ్మన్నపేట అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం అన్నప్రాసన

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో గల అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం, అన్నప్రాసన, కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా గర్భిణీ, బాలింతలకు, పిల్లలకు, ఆకుకూరలు, కూరగాయలు, క్యారెట్స్, బీట్రూట్స్, అలాగే కోడిగుడ్లు, వీటి పోషక విలువలపై ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముదం గౌతమి జానారెడ్డి పాల్గొని మాట్లాడుతూ డాక్టర్ సూచనల మేరకు గర్భిణీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఆరోగ్యంగా ఉండాలని, అంగన్వాడీ సేవలను వినియోగించు కోవాలన్నారు. కార్యక్రమంలో టీచరు సైండ్ల రజిత మాట్లాడుతూ రక్తహీనత బలహీనంగా ఉన్నవారు, బాలామృతం, కోడిగుడ్లు, తిని వారి ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మామిడిపల్లి శ్రీమతి రమేశ్, వార్డు మెంబర్లు జంగిలి వంశీ, వివో.మహిళా సంఘ అధ్యక్షురాలు మునిగాల సునీత, కార్యదర్శి నులిగొండ గంగాభవాని, లబ్ధిదారులు తల్లులు, పిల్లలు, గర్భిణీ ,బాలింతలు పాల్గొన్నారు.

### బాలింతలు గర్భిణీలు పిల్లలు పౌష్టికాహారం తీసుకోవాలి

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ గ్రామంలో శుక్రవారం సర్పంచ్ పొనుగంటి వెంకట్ అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు గర్భిణీలకు బాలింతలకు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించి పౌష్టికాహారం అందించారు.ఆరు నెలలు పైబడిన పిల్లలకు పౌష్టిక ఆహారంలో భాగంగా బాలామృతం అన్న ఉగ్గులను అందించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ భవాని ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# వరకట్న వేధింపులు తట్టుకోలేక యువతి ఆత్మహత్య

**సూర్య, ఇల్లందకుంట**

వరకట్న వేధింపులు తట్టుకోలేక యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన టేకుర్తి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ఇల్లందకుంట మండలంలోని టేకుర్తి గ్రామానికి చెందిన కన్నూరి కళ్యాణి(30) తన భర్త కన్నూరి కిషన్, మామ మల్లయ్య, కుటుంబ సభ్యులు అదనంగా 2,00,000/- కట్నంగా తీసుకురావాలని తనను వేధింపులకు గురి చేయడంతో ఆ వేధింపులు తట్టుకోలేక కళ్యాణి ఈనెల 5న ఉదయం 11:00 గంటలకు పురుగుల మందు తాగడంతో ఆమెను జమ్మికుంటలోని విజయసాయి హాస్పిటల్ లో చేర్పించగా, చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం 06:00 గంటలకు చనిపోయిందని, మృతురాలి తండ్రి తాంద్ర స్వామి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు.

### గోపాల్ రావు పేటలో మహాశివరాత్రి పోస్టర్ ఆవిష్కరణ.

**సూర్య రామడుగు**



ఈ నెల15న జరగనున్న మహాశివరాత్రి జాతర పత్రిక పోస్టర్ ను శుక్రవారం రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలోగ్రామ సర్పంచ్ ఎడవెల్లి వనజ నరేందర్ రెడ్డి ఉప సర్పంచ్ బుర్ర నరేష్ గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలోఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు డైరెక్టర్లు కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా. గ్రామ సర్పంచ్ ఎడవెల్లి వనజ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మహాశివరాత్రి జాతరలో ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని కోరారు.

### ఓట్లను అడిగే నైతిక హక్కు బిఆర్ఎస్ కు లేదు

**సూర్య సిరిసిల్ల టౌన్**



పది సంవత్సరాలుగా సిరిసిల్ల ప్రాంత వనరులను దోసుకుపోయిన కేటీఆర్ కు ఇక్కడ ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి అన్నారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 20వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇప్పపూల లక్ష్మణ్ తరపున ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్,నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డి, పట్టణాధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నరసయ్య, బాల్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు బొప్పా దేవయ్య తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పలు పార్టీలకు చెందిన యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాటాడుతూ ఏ ఆశయంతోనైతే తెలంగాణ సాధించుకున్నామో, సాధించు కున్న తెలంగాణను అన్ని రంగాలలో నట్టేట ముంచి వాళ్ల కుటుంబం మాత్రమే బాగుపడేలా చేసుకున్నారని ఆరోపించారు. రాష్ట్రవ్యా ప్తంగా అభివృద్ధి ముసుగులో వేల కోట్ల రూపాయలు దన్నుకున్నారని అన్నారు. సిరిసిల్ల ప్రాంతానికి కేటీఆర్ చేసింది ఏంలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన రెండు సంవత్సరాల్లోనే అనేక సంక్షేమ పథకాన్ని అమలు చేస్తూ ముందుకు సాగుతుందని గుర్తు చేశారు.ఈ మేరకు సిరిసిల్ల నేత కార్మికులకు సంవత్సరాంతం పని కల్పించేందుకు ఇందిరా మహిళా శక్తి కింద చీరలు ఉత్పత్తికి ఆర్డర్ ఇచ్చినట్లు తెలిపారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని ఆదరించి సిరిసిల్ల ప్రాంత అభివృద్ధికి సహకరించాలని కేకే మహేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# టైరు పేలి అదుపుతప్పిన ఆర్టీసీ బస్సు

## - పలువురికి గాయాలు

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పట్టణంలో ఫ్లై ఓవర్ ప్రారంభంలో ఆర్టీసీ బస్సు టైరు పేలి ప్రమాదానికి గురైంది హుజురాబాద్ నుండి జమ్మికుంట కు వస్తున్న టీ ఎస్ 23 జెడ్ 0002 నంబర్ గల మినీ బస్సు జమ్మికుంట రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ ఎక్కుతున్న క్రమంలో ఎడమవైపు ముందు టైరుకు పేలిపోయింది దాంతో బస్సు అదుపుతప్పి ఫ్లై ఓవర్ ఫుట్ పాత్ ఎక్కి రైలింగ్ కు గుద్దుకొని ఆగింది ఈ ఘటనలో బస్సులో ఉన్న పలువురు ప్రయాణికులు గాయపడ్డారు సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని దెబ్బలు తాకిన వారిని 108 వాహనం ద్వారా ప్రభుత్వాసుపత్రికి తరలించారు గాయపడిన వారికి ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.

# మహా శివరాత్రి జాతర సందర్భంగా పటిష్ట భద్రత ఏర్పాట్లు

**- జిల్లా ఎస్పీ మహేష్ బి గితే**

**సూర్య వేములవాడ**



ఫిబ్రవరి 14, 15, 16 తేదీల్లో నిర్వహించనున్న మహా శివరాత్రి జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ తరువున పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భీమేశ్వరస్వామి ఆలయంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన ఎంట్రీ--ఎగ్జిట్ మార్గాలు, క్యూలైన్లు మరియు ఆలయ ప్రాంగణంలో సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జనరల్, వీఐపీ, వీవీఐపీ పార్కింగ్ ప్రదేశాల్లో ట్రాఫిక్ నియంత్రణ చర్యలను పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రశాంత వాతావరణంలో దర్శనం జరిగేలా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. పట్టణంలోని ప్రధాన మార్గాల్లో రూట్ మ్యాప్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి భక్తులకు సులభంగా దర్శనం అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. లక్షలాది మంది భక్తులు తరలిరానున్న నేపథ్యంలో రహదారులు, పార్కింగ్ సదుపాయాలు, క్యూలైన్ క్రమబద్ధీకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. ఎస్పీ వెంట వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి, అదనపు ఎస్పీ చంద్రయ్య, సీఐలు వీరప్రసాద్, శ్రీనివాస్, ట్రాఫిక్ ఎస్.ఐ రాజు, ఆలయ ఈఈ రాజేష్, డీఈ మైపాల్ రెడ్డి, ఏఈ రామకృష్ణారావు, ఆలయ ఇన్స్పెక్టర్ ఎడ్ల శివసాయి తదితర అధికారులు పాల్గొన్నారు.

## కస్తూరి-భా గాంధీ బాలిక పాఠశాలను పరిశీలించిన మండల అధికారులు

**సూర్య, సెంటినరీకాలనీ**

రామగిరి మండలం లోని కస్తూరి-భా గాంధీ బాలిక విద్యాలయ(కేజీబీవీ) స్కూల్ ను ఎంపీడీఓ బద్రి శైలజరాణి, తహసీల్దార్ పర్నంది సుమన్, మండల విద్యాధికారి కొమురయ్య సందర్శించి విద్యార్థుల మధ్యాహ్న భోజనం ను పరిశీలించారు. మెనూ ప్రకారం ఉదయం టిఫిన్, మధ్యాహ్నం లంచ్, సాయంత్రం స్నాక్స్, రాత్రి డిన్నర్ ఏ విధంగా పెడుతున్నారో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అలాగే బెడ్ రూమ్స్, స్టాక్ రూమ్ ను కూడా పరిశీలించారు. కిచెన్, టాయిలెట్స్ శుభ్రంగా ఉన్నాయా లేదా రోజుకు ఎన్ని సార్లు టాయిలెట్స్ శుభ్రపరుస్తున్నారని వర్కర్స్ ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని పాఠశాల కరస్పాండెంట్ కు సూచించారు.

## మండల ప్రజల రక్షణే మొదటి లక్ష్యం

**- ఎస్ఐ ఆవుల తిరుపతి**

**సూర్య, వీణవంక**




వీణవంక మండల ప్రజల భద్రతే తమ మొదటి లక్ష్యమని వీణవంక పోలీస్ అధికారి ఆవుల తిరుపతి స్పష్టం చేశారు. రోడ్డు భద్రతను దృష్టిలో ఉంచుకొని వీణవంక మండలంలో నెలకొన్న సమస్యలపై స్పందించిన ఆయన, ఈ విషయాన్ని టిజిఎండిసి కరీంనగర్ అధికారులకు ఇప్పటికే తెలియజేశామని తెలిపారు. ఇసుక రీచ్‌ల నుంచి భారీ వాహనాల నిరంతర రాకపోకల కారణంగా రహదారులపై తీవ్రమైన దుమ్ము లేచి పరిసర ప్రాంతాలు పూర్తిగా దుమ్ముతో కప్పబడుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, రోడ్డు పక్కన ఉన్న పంటలపై దుమ్ము కూర్చడంతో పంటలు దెబ్బతింటున్నాయని రైతులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితి ప్రజల ఆరోగ్యానికి కూడా ముప్పుగా మారుతోందని పేర్కొన్నారు. అదే విధంగా ఇసుక రవాణా చేసే లారీలకు సరైన పార్కింగ్ స్థలాలు లేకపోవడంతో లారీలు రోడ్డుపక్కనే నిలిపివేయాల్సి వస్తోందని, దీని వల్ల సాధారణ రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని అన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఏర్పడుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజా భద్రత, రైతుల హితం, రహదారి సౌకర్యం దృష్టిలో ఉంచుకొని కింది చర్యలు తక్షణమే చేపట్టాలని సంబంధిత అధికారులను కోరినట్లు తెలిపారు. ఇసుక రీచ్‌ల సమీపంలో లారీలకు తగిన పార్కింగ్ స్థలాలు తక్షణమే ఏర్పాటు చేయాలని, రోడ్డుపై దుమ్ము కాలుష్యాన్ని నియంత్రించేందుకు రోజుకు కనీసం మూడు సార్లు నీటిని చల్లే విధంగా చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ అంతరాయం లేకుండా రవాణా సక్రమంగా సాగేలా కఠిన పర్యవేక్షణ ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రజల ప్రాణాలు, రైతుల జీవనోపాధి రహదారి భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేదని ఎస్ఐ స్పష్టం చేశారు.

## ఇందిరమ్మ ఇళ్ల స్లాబ్ పనులు ప్రారంభించిన సర్పంచ్


**సూర్య ఎండపల్లి**



మండలంలోని ఉండేడలో ఇందిరమ్మ ఇళ్ల స్లాబ్ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబమైన చిలుక లక్ష్మి ,శంకరయ్య ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సంబంధించిన స్లాబ్ పనులకు శుక్రవారం రోజున గ్రామ సర్పంచ్ ఆవుల మమత తిరుపతి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించడం జరిగింది, కాగా ప్రజా ప్రభుత్వంలో ఇల్లు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పోతు రవి, వార్డ్ సభ్యులు కాంగ్రెస్ నాయకులు గుండా సది పాల్గొన్నారు.

## వేములవాడ దేవస్థానం ఈవో నిర్లక్ష్యంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు

**సూర్య కొడిమ్యాల**



దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఈవో నిర్లక్ష్య వైఖరిపై రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు ఆర్టీఐ జగిత్యాల జిల్లా అధ్యక్షులు అక్కపెల్లి రవీందర్ తెలిపారు. వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయం లక్షలాది భక్తుల హృదయాల్లో కొలువై ఉండగా, నిత్యం భక్తులు దర్శనార్థం వేములవాడకు తరలివస్తుంటారని ఆయన పేర్కొన్నారు. వేములవాడ నుంచి జగిత్యాల, ధర్మపురి వరకు ఉన్న ప్రధాన రహదారి భక్తుల రాకపోకలతో ఎప్పుడూ రద్దీగా ఉండే గోల్డెన్ రూట్‌గా గుర్తింపు పొందిందన్నారు. రాబోయే మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వేములవాడ దేవస్థానానికి సంబంధించిన చెప్యాల ఎక్స్ రోడ్ వద్ద స్వాగత తోరణం ఏర్పాటు చేయడంతో పాటు, పాత ఆర్చ్ గేటు ఇరువైపులా నంది విగ్రహాలు ఏర్పాటు చేయాలని ఆలయ ఈవోకు వినతి ఇవ్వడానికి ప్రయత్నించగా, దాన్ని స్వీకరించకుండా నిర్లక్ష్యం వహించారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఆలయ ఈవో వైఖరిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## ఉమామహేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి దాతలు సహకరించాలి

**సూర్య, సెంటినరీకాలనీ**

రామగిరి మండలం కలవచర్ల గ్రామంలోని శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవం ఈ నెల 15వ తేదీన నిర్వహించడం జరుగుతుందని, దాతలు సహకరించాలని ఆలయ కోశాధికారి కొట్టే వేణు ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయంలో విరాళాలు నిలువ లేనందున, కళ్యాణ మహోత్సవానికి కావలసిన విరాళాలు దాతలు ముందుకు వచ్చి కళ్యాణ మహోత్సవం విజయవంతం చేయడానికి కృషి చేయాలని కోరారు. విరాళాలు అందించే వారు సెల్ నెంబర్: 6300067041 కు పంపించగలరని తెలిపారు.

## గంగాధర మండల శాలివాహన కుమ్మర సంఘ అధ్యక్షుడుగా గంగాధర రాజేశం

**సూర్య గంగాధర**



కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నార్లపూర్ చంద్రమౌళి, ఉపాధ్యక్షుల తోరికొండ శ్రీనివాస్ ఆధ్వర్యం గంగాధర మండలం కొండన్నపల్లి శివాలయం వద్ద ఏర్పాటు చేసిన సర్వసభ్యసమావేశం ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించగా గంగాధర మండల శాలివాహన కుమ్మర సంఘం అధ్యక్షుడిగా గంగాధర రాజేశం(నాగిరెడ్డిపూర్) ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. మండల సర్వ సభ్య సమావేశం లో కమిటీలో సంఘం ప్రధాన కార్యదర్శి గా తొర్రికొండ శ్రీనివాస్, కొండన్నపల్లి, కోశాధికారిగా వి. అంజయ్య, ఉపాధ్యక్షులు గా ఎన్. రాజు,గట్టుబోట్యార్డి,. రమేష్, హిమ్మత్ నగర్వి. ఎల్లయ్య, గౌరవ అధ్యక్షుడు.,ఎన్. ముత్తయ్య, ప్రచార కార్యదర్శి ఎస్. మధులు నాగిరెడ్డిపోర్ ఎన్నికయ్యారు. కుమ్మర సంఘం జిల్లా అధ్యక్షుడు నార్లపూర్ చంద్రమౌళి హాజరై మాట్లాడుతూ సంఘం పటిష్టంగా సమస్యలు పరిస్కారం చేసుకోవచ్చు అన్నారు. సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోరేపు సత్యనారాయణ మండలం లోని కుమ్మర కులస్తులు పాల్గొన్నారు.

## నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు అభినందనలు

**సూర్య, సెంటినరీకాలనీ**




రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ మరియు సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రదాత కండె మల్లయ్య దశదినకర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కండె మల్లయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని సంతాపం తెలిపారు. నేత్రదానం ద్వారా పలువురికి వెలుగును ప్రసాదించిన కండె మల్లయ్య సేవలు సమాజానికి ఆదర్శమని కొనియాడారు. అలాగే ఈ గొప్ప సేవకు ముందుకొచ్చిన కుటుంబాన్ని ఆయన హృదయపూర్వకంగా అభినందించారు. నేత్రదానం సర్టిఫికెట్ ను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి, లయన్స్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణారెడ్డి, లింగమూర్తి, మొలుమూరు శ్రీనివాస్, కాటం సత్యం, చిందం మహేష్, ముత్యాల శ్రీనివాస్, కొప్పుల గణపతి, వీరవేణ శ్రీనివాస్, మైదం ప్రసాద్, రంగు రాజు, ఆసం రాజు, సదాశయ సమ్మయ్య, వీరబోయిన సది మల్లయ్య గౌడ్, పున్నం సత్యనారాయణ, ఉయ్యాల కుమార్ గౌడ్, కుటుంబ సభ్యులు భార్య ఘట్టం, కుమారులు గట్టయ్య, పోచం, రవి, కుమార్తెలు ఓదమ్మ, లక్ష్మి, పాల్గొన్నారు.

## చందనాపూర్ గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం

**సూర్య, సెంటినరీకాలనీ**




రామగిరి మండలంలోని చందనాపూర్ గ్రామంలో జాతీయ సేవా పథకం లో భాగంగా పివి.నరసింహారావు పశు వైద్య కళాశాల బృందం వారిచే ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. డాక్టర్ జహీరుద్దీన్, పశు వైద్య కళాశాల బృందం పశువులకు చికిత్స నిర్వహించి మందులు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్, ఉప సర్పంచ్ చీగిరి రజిత-రాంచందర్, వార్డు మెంబర్లు, రైతులు, పశు వైద్య సిబ్బంది, విఎల్ఓ ఎస్.నారాయణ, గోపాల మిత్రలు కుమార్, విజయ్, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరం....

**సూర్య గొల్లపల్లి:**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని దమ్మణపేట మరియు దాట్నూర్ గ్రామాలలో పశుసంవర్ధక శాఖ పశు గణన అభివృద్ధి సంస్థ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరాలను గ్రామాల సర్పంచ్ లు ముదం గౌతమి, బేక్కం గంగారాం, ఉపసర్పంచ్ లు మామిడిపల్లి రమేష్, జక్కుల తిరుపతి లు ప్రారంభించినారు. మండల వెటరినరీ డాక్టర్స్ రవీందర్,తిరుపతి గౌడ్ పశువులకు గర్భ కోశ చికిత్స చేసి రైతులకు మందులు అందించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాడి రైతులు పశు సంతతి పెంచుకోవడం కోసం పశువులకు గర్భ కోశ చికిత్స చేయించలనీ, ఎదకు రాని పశువులకు తగిన మందులు వాడుకోవాల న్నారు. అనంతరం పశు గణన అభివృద్ధి సంస్థ జిల్లా సూపర్వైజర్ నరసయ్య మాట్లాడుతూ శీతాకాలంలో పశువులు ఎదకు వస్తాయనీ, గనుక పశు వైద్య సిబ్బంది చే, గోపాల మిత్రులచే కృత్రిమ గర్భాదారణ చేయించుకుంటే మేలు జాతి రకపు దూడలు జన్మిస్తాయి, జన్మించిన దూడలకు 15 రోజుల నుండి నట్టల నివారణ మందును త్రాగించడం వలన దూడలు ఆరోగ్యంగా ఉంటాయనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండు గ్రామా పంచాయతీల సెక్రటరీ లు, వార్డ్ సభ్యులు, రైతులు, గోపాల మిత్రులు, శ్రీకాంత్, రవీందర్, రమేష్, నరహరి పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

## - కేకే మహేందర్ రెడ్డి

## - మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి

## - ఓటర్లకు విజ్ఞప్తి చేసిన జిల్లా పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరాలన్నా, సిరిసిల్ల సమగ్ర అభివృద్ధి చెందాలన్నా,మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కేకే మహేందర్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ పిలుపునిచ్చారు.శుక్రవారం పట్టణంలోని 20 వ వార్డు, 31వ వార్డుల్లో నిర్వహించిన ప్రచార సభలు, ర్యాలీల్లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

**- అవినీతి రహిత పాలన కోసం కాంగ్రెస్‌ను ఆదరించండి**

20వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఇప్పపూల లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రచార సభలో కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిని అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందాలంటే



ఇప్పపూల లక్ష్మణ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు నాగుల సత్యనారాయణ గౌడ్, పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య, బొప్ప దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

**- కేటీఆర్ పాలనపై విమర్శలు.. 31వ వార్డులో భారీ ర్యాలీ**

అనంతరం 31వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి బూర్ల సరోజన గంగయ్య విజయాన్ని కాంక్షిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాజీ మంత్రి కేటీఆర్‌పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.బతుకమ్మ చీరల పథకంతో సిరిసిల్ల నేతన్నల బతుకులను కేటీఆర్ ఛిద్రం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే అర్హులందరికీ నిష్పక్షపాతంగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని వివరించారు.ఉచిత విద్యుత్, ఉచిత బస్సు సౌకర్యాల ద్వారా మహిళలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని, ఈ అభివృద్ధి నిరంతరం కొనసాగాలంటే కాంగ్రెస్‌కు ఓటు వేయాలని కోరారు.ఈ ప్రచార కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు ఎండి కాజా, బద్దం బాల్ రెడ్డి, గౌస్ పాషా మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి

## - ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్

## - వేములవాడలో జోనల్ ఆఫీసర్స్, ఆర్ఓలు, ఏఆర్ఓలు, పీఓలు, ఏపీఓలకు శిక్షణ

**సూర్య వేములవాడ**

రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళికి అనుగుణంగా అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ సూచించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వేములవాడలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జోనల్ ఆఫీసర్స్, ఆర్ఓలు, ఏఆర్ఓలు, పీఓలు, ఏపీఓలకు శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ హాజరై మాట్లాడారు. ఎన్నికల నియమ, నిబంధనల స్పష్టమైన అవగాహన ఉండాలని, ఎస్ఈసీ కరదీపిక వెంట ఉండాలని సూచించారు. ఎస్ఈసీ మార్గదర్శకాల మేరకు సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని వివరించారు. వేములవాడ మున్సిపల్ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎన్నికల అధికారులు, సిబ్బంది ఎన్నికల సామగ్రితో వారికి కేటాయించిన వాహనాల్లోనే వెళ్లాలని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రంలో ఎన్నికల రోజున



అన్ని ఏర్పాట్లను సరి చూసుకోవాలని సూచించారు. ఓటర్లు 18 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి తీసుకువెళ్ళి ఓటు హక్కు వినియోగించుకోవచ్చని వెల్లడించారు. పోలింగ్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్ అనుమతి లేదని స్పష్టం చేశారు. బ్యాలెట్ పేపర్ అకౌంట్, బ్యాలెట్ బాక్స్ లు చెక్ చేసుకొని తీసుకువెళ్లాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రం వద్ద 100 మీటర్ల పరిధి వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉంటుందని స్పష్టం చేశారు. గుర్తింపు కార్డు ఉన్న పోలింగ్ ఏజెంట్స్, ఎన్నికల అధికారులు మినహా ఎవరికీ అనుమతి లేదని తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత సామగ్రి అంతా వేములవాడలోని సినారే కళామందిర్ లో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రానికి తరలించి అప్పగించాలని వివరించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ నెల 7, 8 తేదీల్లో సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కార్యాలయాల్లో ఫెసిలిటేషన్ కేంద్రాలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఓటు హక్కు వినియోగించు కోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో అధికారులు, సిబ్బందికి కనీస వసతులు, భోజనం ఇతర సదుపాయాలు కల్పించాలని మున్సిపల్ అధికారులను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు.శిక్షణ కార్యక్రమంలో ఆర్డీఓ రాధాబాయి, ట్రైనింగ్ నోడల్ అధికారి శ్రీనివాసాచారి, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, తహసీల్దార్ జయంత్ కుమార్ తదితరులు ఉన్నారు.

# “నిర్లక్ష్యం” వహించిన వైద్యులపై “చర్యలు” తీసుకోండి...

## - కలెక్టర్కు మొరపెట్టుకున్న ఉపసర్పంచ్ కట్ల రాములు

**సూర్య రామడుగు**

రామడుగు మండలం తిరుమలాపూర్ గ్రామంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శుక్రవారం గ్రామసభ సర్పంచ్ మోడీ రవీందర్ అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ కట్ల రాములు మాట్లాడుతూ తన కూతురు డెలివరీ కోసం కరీంనగర్ పట్టణంలోని జిల్లా ప్రభుత్వ వైద్యశాల లోని మాతా శిశు కేంద్రానికి గత పక్షం రోజుల క్రితం వెళ్లగా వైద్యులు ఆపరేషన్ చేసి డెలివరీ చేశారు. ఆపరేషన్ సరిగా చేయకపోవడంతో వైద్యం వికటించి ప్రాణాపాయ స్థితికి చేరుకోవడంతో ప్రస్తుతం ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుందన్నారు. నిర్లక్ష్యం వహించిన ప్రభుత్వ వైద్యులపై చర్యలు తీసుకొని నా కూతురును కాపాడాలని జిల్లా కలెక్టర్కు పమేలసత్పత్తికి మొరపెట్టుకున్నారు.




# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మాక్ పార్లమెంటు...

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన కల్పించేందుకు మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని శుక్ర వారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు స్పీకర్, ప్రధాని, మంత్రులు, ప్రతిపక్ష నాయకుల పాత్రలను స్వయంగా పోషిస్తూ పార్లమెంట్ విధానాలను ప్రదర్శించారు.దేశాభివృద్ధి, విద్య, ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమం, వ్యవసాయం తదితర అంశాలపై చర్చించారు. ముఖ్య అతిథులుగా ఎంఈఓ శ్రీనివాస్ హాజరై చిన్న వయస్సులోనే పార్లమెంటరీ విధానాలు, ప్రజాస్వామ్య విలువలు తెలుసుకోవడం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని పాఠశాలప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం సమర్థ వంతంగా నిర్వహించారని, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని అభినందించారు. మాక్ పార్లమెంట్ ద్వారా విద్యార్థులు మాట్లాడే నైపుణ్యం, సమస్యలపై అవగాహన పెంచుకున్నారని పేర్కొన్నారు.ఇలాంటి వినూత్న కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలల విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరుస్తాయని తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ వీర్నపల్లి సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు ,తుకారం, ప్రధానోపాధ్యాయురాలు ,రజిత, ఉపాధ్యాయ బృందం ప్రవీణ, మౌనిక, మనోజ్ కుమార్, గంగ శ్రీ, సంధ్య, స్వర్ణలత పాల్గొన్నారు.

# కళ్యాణ మహోత్సవానికి ముస్తాబు అవుతున్న శివాలయం

**సూర్య, సెంటినరీకాలనీ**

రామగిరి మండలం కలవచర్ల గ్రామంలోని శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయం మహాశివరాత్రి పురస్కరించుకొని ముస్తాబవుతోంది. సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి ఆధ్వర్యంలో ఆలయం చుట్టూ చదును చేశారు. చెత్త, చెదారంను తొలగించి ఆలయం చుట్టూ చదును చేయించారు.



# దోమల నివారణకు రత్నాపూర్ లో ఫాగింగ్

**సూర్య, సెంటినరీకాలనీ**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో రాత్రి ఫాగింగ్ చేయడం జరిగింది. సర్పంచ్ పల్లె ప్రతిమపివిరావు ఆధ్వర్యంలో ఫాగింగ్ చేశారు.



దోమల నివారణకు రత్నాపూర్ రాంనగర్ తదితర ప్రాంతాల్లో ఫాగింగ్ చేయడం జరిగింది.


# ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా సూర్య దినపత్రిక ప్రత్యేకం

**సూర్య ఎండపల్లి**

రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తూ విశ్వసనీయ సమాచారాన్ని అందిస్తున్న ప్రముఖ తెలుగు దినపత్రిక అని




సూర్య రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెం డర్‌ను తాసిల్దార్ ఎ అనిల్ కుమార్, ఎంపీడీవో కృపాకర్ లు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చేలా, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేసే విధంగా సూర్య దినపత్రిక చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, సూర్య దినపత్రిక రిపోర్టర్ చిలుక సతీష్, ఐ జే యు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నల్లాల కుమార్, పాత్రికేయులు ఉప్పు రమేష్, బెత్తపు లక్ష్మిరాజం తదితరులు పాల్గొన్నారు.



# జాప్యం లేకుండా సిఎంపిఎఫ్ సేవలు

### - కమిషనర్లు హరిపచౌరి, డా:కె.గోవర్ధన్

**సూర్య, సెంటినరీకాలనీ**

జాప్యం లేకుండా కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ సేవలను ఉద్యోగులకు అందించేందుకు కృషి చేస్తున్నామని సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్లు హరి పచౌరి, డా:కె.గోవర్ధన్ అన్నారు. శుక్రవారం జి.ఎం కార్యాలయం నందు సంబంధిత అధికారులు, ఉద్యోగులతో "ప్రయాస్" ఆరవ షెడ్యూల్ లో భాగంగా సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ముందుగా కమిషనర్లు ఎన్ సి డబ్ల్యుఎ ఉద్యోగుల రివైజ్డ్ పెన్షన్ పేమెంట్ 69 పిపిఓ ఆర్డర్స్ ను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ కు అందజేశారు. ఈ సందర్భంగా సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్ హరి పచౌరి మాట్లాడుతూ కాగిత రహిత సేవలు అందించడమే లక్ష్యంగా సిఎంపిఎఫ్ లావాదేవీలు అన్ని సి-కేర్స్ పోర్టల్ ద్వారా మాత్రమే జరుగుతున్నాయన్నారు. ఉద్యోగులు ఎలాంటి మధ్యవర్తులు లేకుండా సిఎంపిఎఫ్ సేవలను పారదర్శకంగా పొందవచ్చని తెలిపారు.పెండింగ్ లో ఉన్న సిఎంపిఎఫ్ క్లెయిమ్స్, రివైజ్డ్ పెన్షన్ తదితర అంశాలపై చర్చించారు, ఉద్యోగుల సందేహాలకు



సమాధానం ఇచ్చారు.పెన్షన్ సీఎంపిఎఫ్ దరఖాస్తులు పెండింగ్ ఉండకుండా చర్యలు చేపట్టామన్నారు. జీరో పెండింగ్ స్థాయికి తీసుకు వచ్చేందుకు ప్రతి ఉద్యోగి కృషి చేయాలనీ అన్నారు.సింగరేణి లోనే కాకుండా, కోల్ ఇండియా స్థాయిలో రామగుండం-3 ఏరియా నందు కాంట్రాక్టు ఉద్యోగులకు సిఎంపిఎఫ్ లావాదేవీలు సి-కేర్స్ పోర్టల్ లో అప్లోడింగ్ చేయుటలో మొదటి స్థానంలో ఉందని అందుకు సహకరించిన అధికారులకు, సిబ్బందినీ అభినందిస్తూ కమిషనర్ జీఎంకు ప్రశంస పత్రాన్ని అందజేశారు. తదుపరి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ మాట్లాడుతూ ఉద్యోగుల సీఎంపిఎఫ్ వివరాలను చూసే సిబ్బంది సీఎంపిఎఫ్ అధికారులతో సమన్వయంతో పనిచేయాలని, ఉద్యోగుల ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్ లేకుండా చూడాలని అందుకు తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. అనంతరం ఈ నెల 28న ఉద్యోగ విరమణ పొందనున్న సిఎంపిఎఫ్ కమిషనర్ హరి పచౌరినీ రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, అధికారుల సంఘం, ఉద్యోగులు సన్మానించారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలి ఆకాంక్షించారు. కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి, ఎ.రామారావు, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఎస్వోటు జిఎంలు యం. రామ్మోహన్, బండి సత్య నారాయణ, ఫైనాన్స్ డిజిఎం సి.జె.సురేఖ, సివిల్ డిజిఎం రాజేంద్ర కుమార్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డివైపియం వి.సునీల్ ప్రసాద్, సిఎంపిఎఫ్ సిబ్బంది అనిత, మనోహర్, ప్రదీప్ రెడ్డి, కుమార స్వామి, తో పాటు వివిధ గనుల సంక్షేమ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పనిచేసే వారికి పట్టం కట్టండి

### - ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కష్టపడి పనిచేసే వారికి కొత్త వారైనా... పాతవారైనా పట్టం కట్టాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి హుజురాబాద్ డిసిఎంఎస్ కాంప్లెక్స్, సూపర్ బజార్ చౌరస్తా, ఇందిరానగర్ చౌరస్తాలలో ఆయన కార్నర్ మీటింగ్ లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఎన్నో వాగ్దానాలు చేసి గద్దెనెక్కిన తర్వాత వాటన్నిటిని పక్కన పెట్టేసిందని అన్నారు. కేవలం మహిళలకు ఉచిత బస్సు తప్ప ఎలాంటి ప్రయోజనాలు కలిగించే పనులు చేయలేదన్నారు. అన్ని రంగాల్లో పరిపాలన వైఫల్యం వల్ల పూర్తిగా రాష్ట్రం దెబ్బతిందని, ముఖ్యమంత్రి భాష వల్ల రాష్ట్ర ప్రతిష్ట దిగజారిందని అన్నారు. హుజురాబాద్ మున్సిపల్ అభివృద్ధి కోసం బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలు అవినీతిలో భాగం పంచుకుంటున్నారని, అందుకే ఒకరికొకరు సహాయం చేసుకుంటున్నారని అన్నారు. హుజురాబాద్ మున్సిపాలిటీలో తిరిగి గులాబీ జెండా ఎగిరేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు



పోరెడ్డి శశీతన్ రెడ్డి, చందా గాంధీ, మల్లారెడ్డి, వార్డు అభ్యర్థులు తలకొక్కుల శ్యామల, వెన్నంపల్లి లావణ్య, మొలుగురు సృజన, ముక్క రమేష్, పుల్లూరి శారద తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తాం

**- గత పాలకుల సమర్థత వల్లే అంతర్గత రోడ్లు అభివృద్ధి జరుగలేదు**

**- ఉల్లెంగుల సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం**

**సూర్య, తిమ్మాపూర్**

రామకృష్ణకాలని గ్రామంలో 20 రోజుల క్రికెట్ పోటీలు ఉల్లెంగుల సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండలంలోని అన్ని గ్రామాల యువకుల సమన్వయంతో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఈరోజు ప్రారంభించారు. తిమ్మాపూర్ మండలంలోని రామకృష్ణకాలని గ్రామంలో 20 రోజుల పాటు జరగనున్న ఈ క్రికెట్ టోర్నమెంట్‌కు ట్రస్ట్ సభ్యులు ఉల్లెంగుల నవీన్ టాస్ వేసి అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఉల్లెంగుల నవీన్ మాట్లాడుతూ యువతను క్రీడల వైపు ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నామని తెలిపారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని అన్నారు. తిమ్మాపూర్ మండలంలోని అన్ని గ్రామాల యువకులు ఈ పోటీల్లో పాల్గొనడం ఆనందకరమని పేర్కొన్నారు. క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించేందుకు స్థానిక గ్రామ పెద్దలు, యువత కమిటీ సభ్యులు సహకారం అందిస్తున్నారని తెలిపారు. ఈ టోర్నమెంట్ ద్వారా గ్రామీణ యువత ప్రతిభ వెలుగులోకి రావాలని, భవిష్యత్తులో జిల్లా స్థాయి పోటీలకు దారి తీయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉల్లెంగుల సేవా ట్రస్ట్ సభ్యులు, క్రీడాభిమానులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి వెలమ జాతికి బహిరంగ క్షమాపణ చెప్పాలి.

### - ప్రధాన కార్యదర్శి సురభి గాంధీ రావు

**సూర్య సిరిసిల్ల టౌన్**

రాజకీయ లబ్ధి కోసం పార్టీనో..వ్యక్తినో వాడుకుంటే తమకేమి అభ్యంతరం లేదని,కులమును వాడుకొని కించపరిస్తే ఊరుకునే ప్రసక్తి లేదని వెలమ సంక్షేమమండలి రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి సురభి గాంధీ రావు,ఆల్ ఇండియా అసోసియేషన్ ఉపాధ్యక్షుడు తాంద్ర శ్రీనివాసరావు ఘాటుగా స్పందించారు.సిరిసిల్ల వెలమ సంక్షేమ మండలి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో రెండు రోజుల క్రితం మిర్యాలగూడ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెలమల జాతిని కించపరుస్తూ మాట్లాడిన నీచమైన మాటల్ని తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోతి జాతి నుండి మనిషి ఉద్భవించాడు కానీ రేవంత్ రెడ్డి ఇంకా అక్కడే ఉన్నట్టు నీచాతి నీచంగా జాతి ఉద్దేశించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు.చదువు చెప్పిన ఉపాధ్యాయులే రేవంత్ రెడ్డి భాషను చూసి బాధపడుతున్నారని అన్నారు.ఒక వ్యక్తి గురించి లేద ఒక పార్టీ గురించి ఇష్టం వచ్చినట్టు మాట్లాడుకుంటే తమ ఎలాంటి ఇబ్బంది లేదని, మా సమాజం,జాతి గురించి మాట్లాడితే సహించేది లేదని అన్నారు.

## మిడ్ డే మీల్స్‌లో తనిఖీ చేసిన తహసిల్దార్

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండలంలోని తిమ్మాపూర్ జెడ్పిహెచ్ఎస్ మిడ్ డే మిల్స్‌లో భాగంగా శుక్రవారం రికార్డులను తహసిల్దార్ వరప్రసాద్ పరిశీలించి మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు.అనంతరం పరిసరాలు తనిఖీ చేసి సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రావణ్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 9న XELTS ఉచిత కోచింగ్ పై ఓరియంటేషన్ ప్రోగ్రామ్

**సూర్య కరీంనగర్**

డిగ్రీ పాసైన విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు కీలకమైన ×ELTS( ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టెస్టింగ్ సిస్టమ్) ఉచిత కోచింగ్ పై ఓరియంటేషన్ ప్రోగ్రామ్ ఈనెల 9వ తేదీన సోమవారం బీసీ స్టడీ సర్కిల్ కరీంనగర్ లో నిర్వహిస్తున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ కరీంనగర్ డైరెక్టర్ డాక్టర్ రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తప్పక హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో విదేశాలలో విద్య, ఉద్యోగం ఆంగ్ల భాష నైపుణ్యాలను అంచనా వేసే అంతర్జాతీయ పరీక్ష పై,విదేశాలలో ఉన్న అత్యున్నత విశ్వవిద్యాలయాలలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు గల అవకాశాలను, వాటికి కావాల్సిన స్కిల్స్ పై అవగాహన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాలోని డిగ్రీ పాసైన విద్యార్థులకు (ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు కూడా)×ELTS ఉచిత కోచింగ్ కు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు నేరుగా తమ దరఖాస్తులను బిసి స్టడీ సర్కిల్ కరీంనగర్‌లో టెన్త్, ఇంటర్, డిగ్రీ, క్యాస్ట్, ఇన్కమ్, ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫొటోస్ రెండు సంబంధిత ధ్రువపత్రాలతో నేరుగా అందజేయాలని సూచించారు.మరిన్ని వివరాలకు 040- 24071178,0878- 2268686 నెంబర్ లను, సంప్రదించాలని తెలియజేశారు.



## సెల్ పాయింట్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య,రాయికల్**

రాయికల్ సెల్ పాయింట్ యూనియన్ నూతన కార్యవర్గ ఎన్నికలు శుక్రవారం జరిగాయి.ఇట్టి ఎన్నికల్లో అధ్యక్షులుగా అంకం శ్రీధర్,కార్యదర్శిగా చిలివేరి అరవింద్,ఉపాధ్యక్షులుగా పోట్టవత్తిని భార్గవ్, కోశాధికారి బిట్రూగు దశరథం,ముఖ్య సలహాదారులుగా పారిపెల్లి శ్రీనివాస్,దాసరి గంగాధర్, కార్యవర్గ సభ్యులు గా రాజేంద్రప్రసాద్, సంతోష్,గంగారెడ్డి, శంకర్,జమీల్,మజీద్,శశి,విజయ్, వివేక్ సభ్యులు పాల్గొన్నారు.

## వాయిస్ 4 ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన.

**సూర్య రామడుగు**



రాముడు మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో శుక్రవారం పాఠశాల ప్రిన్సిపల్ ఆడెపు మనోజ్ కుమార్ అధ్యక్షతన వాయిస్ 4 స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హర్ వాయిస్ దిశ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వాయిస్ ఫోర్ నిర్వాహకులు విద్యార్థినిలను ఉద్దేశించి మాట్లాడుతూ బాలికలు ఆహ్లాదకరమైన స్వయంచాలిత కార్యకలాపాలతో వారి భవిష్యత్తు వ్యక్తిత్వం చిన్న వయసులో జరిగే వివాహాలు పోషకాహారం ఎదిగే వయసులో తీసుకోవలసిన జాగ్రత్తలువంటి పలు సమస్యలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ నెల రెండు నుండి 11 వరకు జరగనున్న సాంఘిక సంక్షేమ పాఠశాలలో 98 మంది బాలికలు శిక్షణలో పాల్గొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఆడెపు మనోజ్ కుమార్ వాయిస్ ఫోర్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు సభ్యులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# చెప్పుల దొంగకు ఎందుకు ఓట్లేయాలి?

## - కరీంనగర్ ఎన్నికల ప్రచారంలో సీఎం, కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలపై బండి సంజయ్ ఫైర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్ రెడ్డి తనను తానే "చెప్పుల దొంగలా చూస్తున్నారు, బజార్ల అప్పు కూడా పుట్టడం లేదు" అని అన్నారని గుర్తు చేస్తూ, అలాంటి వ్యక్తిని నమ్మి ఓట్లు వేయడం వల్ల ప్రజలకు ఏం లాభమని ప్రశ్నించారు. నిధులు తెచ్చే సామర్థ్యం లేని వారు అభివృద్ధి ఎలా చేస్తారని నిలదీశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో దోపిడీలు, కబ్జాలు తప్ప



ప్రజలకు చేసిందేమీ లేదని, మళ్లీ గెలిపిస్తే కేంద్ర నిధులను దారి మళ్లించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కరీంనగర్‌లో జరిగిన అభివృద్ధి అంతా కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరిగిందని, మోదీ ప్రభుత్వం రూ.1500 కోట్లకు పైగా నిధులు ఇచ్చిందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి మేయర్ పీఠం అప్పగిస్తే వరదలా కేంద్ర నిధులు తీసుకొచ్చే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా దుర్శేడ్, గోపాల్‌పూర్, సప్తగిరి కాలనీ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించి 4, 5, 13, 44, 45వ డివిజన్ల బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్‌కు ఓట్లు వేస్తే ఇంటి పన్నులు, నల్లా ఛార్జీలు, కరెంట్ బిల్లులు పెరుగుతాయని, బీజేపీకి ఓటేస్తే ఒక్క పన్ను కూడా పెంచకుండా కేంద్ర నిధులతో అభివృద్ధి చేస్తామని బండి సంజయ్ స్పష్టం చేశారు.

# మొబైల్ రికవరీలో సిరిసిల్ల పోలీసుల 'జాతీయ' రికార్డు!

## - 78 శాతం రికవరీతో దక్షిణాదిలోనే నంబర్ వన్ - జిల్లా పోలీసుల ప్రతిభపై రాష్ట్ర డీజీపీ ప్రశంసలు

## - కేరళలో జాతీయ స్థాయి అవార్డు అందుకోనున్న ఎస్పీ మహేష్ బి గీతే

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ యంత్రాంగం మరో అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని బాధితుల చెంతకు చేరడంలో దేశవ్యాప్త గుర్తింపు సాధించింది. కేంద్ర ప్రభుత్వ సిఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) వ్యవస్థను అత్యంత సమర్థవంతంగా వినియోగిస్తూ, పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల రికవరీలో 78 శాతం సాధించి దక్షిణాది రాష్ట్రాలన్నింటిలో ప్రథమ స్థానంలో నిలిచింది.

**- సాంకేతికతే ఆయుధంగా..**

జిల్లాలో వివిధ సందర్భాల్లో పోయిన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లపై అందిన ఫిర్యాదులను పోలీసులు సవాలుగా తీసుకున్నారు. ఎస్పీ మహేష్ బి గీతే నేతృత్వంలో ఐటీ కోర్ విభాగం డిజిటల్ ట్రాకింగ్ విధానాలను ముమ్మరం చేసింది. ఇప్పటివరకు మొత్తం 2,286 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని బాధితులకు అందజేయడం విశేషం. కేవలం రికవరీ చేయడమే కాకుండా, దక్షిణాదిలోనే టాప్ ప్లేస్‌లో నిలవడం ద్వారా జిల్లా పోలీస్ శాఖ గర్వకారణమైన విజయాన్ని నమోదు చేసింది.



**- రాష్ట్ర డీజీపీ అభినందనలు**

సిరిసిల్ల పోలీసుల అద్భుత పనితీరుపై రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర టెలికమ్యూనికేషన్ల శాఖ ఆధ్వర్యంలో సౌత్ ఇండియా లెవల్‌లో మొదటి స్థానం దక్కడం తెలంగాణ పోలీసుల నిబద్ధతకు నిదర్శనమని ఆయన కొనియాడారు. ఈ ఘనత సాధించినందుకు జిల్లా ఎస్పీని, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

**- జాతీయ సదస్సులో అవార్డు ప్రదానం**

ఈ నెల 12వ తేదీన కేరళలోని ఎర్నాకులంలో నిర్వహించనున్న జాతీయ స్థాయి సదస్సుకు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే హాజరుకానున్నారు. ఈ సందర్భంగా మొబైల్ రికవరీలో జిల్లా పోలీసులు అనుసరించిన వినూత్న వ్యూహాలు, కార్యాచరణను ఆయన అక్కడ వివరించనున్నారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ ప్రతినిధుల చేతుల మీదుగా ప్రతిష్టాత్మక అవార్డును అందుకోనున్నారు.



**-ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - ఎస్పీ**

ఈ విజయంపై ఎస్పీ మహేష్ బి గీతే మాట్లాడుతూ.. "పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు అందిన వెంటనే తక్షణ స్పందనతో వ్యవహరించడం వల్లే ఈ ఫలితాలు వచ్చాయి. ప్రజలు తమ ఫోన్లు పోతే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి లేదా స్వయంగా సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో వివరాలు నమోదు చేయాలి" అని సూచించారు. ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన ఐటీ కోర్ ఎస్.ఐ కిరణ్ కుమార్, కానిస్టేబుల్ తిరుమలేష్, అన్ని స్టేషన్ల సిబ్బందిని ఆయన అభినందించారు. రానున్న రోజుల్లో మరింత పారదర్శకమైన సేవలు అందిస్తామని స్పష్టం చేశారు.

# మహిళ సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ...

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలో మహిళా స్వయం సహాయక సంఘాల బలోపేతానికి మరో ముందడుగు పడిందనీ సర్పంచ్ మల్లారపు జ్యోత్స్న అరుణ్ కుమార్ అన్నారు.వీర్నపల్లి గ్రామ మహిళ సమాఖ్య భవన నిర్మాణానికి సర్పంచ్ మల్లారపు జ్యోత్స్న గ్రామ పాలక వర్గ ప్రతినిధులతో కలిసి శుక్రవారం ఘనంగా భూమి పూజ నిర్వహించారు. కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.ఉపాధి హామీ పథకం నిధుల నుండి ఈ భవన నిర్మాణం కోసం రూ. 10 లక్షలు మంజూరైనట్లు సర్పంచ్ వెల్లడించారు.మహిళా సంఘాల సమావేశాలు నిర్వహించుకోవడానికి, వారి కార్యకలాపాలను మెరుగుపరుచుకోవడానికి ఈ భవనం ఎంతో ఉపయోగపడుతుందని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. భవన నిర్మాణాన్ని నిర్ణీత కాలంలో పూర్తి చేసి, అందుబాటులోకి తీసుకువస్తామని, నిర్మాణంలో నాణ్యత పాటించాలని అధికారులకు సూచించారు. మహిళల అభివృద్ధి కోసమే ప్రభుత్వం ఈ నిధులను కేటాయించింది. గ్రామ సమాఖ్య భవనం అందుబాటులోకి వస్తే మహిళా సంఘాలకు ఒక శాశ్వత వేదిక లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జక్కుల నరేష్, ఏ ఎం సి చైర్మన్ రాములు నాయక్, ఎమ్మార్వో ముక్తార్ పాషా, ఎంపిడివో శ్రీలేఖ,ఏ పి ఓ శ్రీహరి, ఏ పి ఎం దేవ రాజు, బ్యాంక్ మేనేజర్ సంతోష్,వార్డు సభ్యులు భగ వంతం, సంజీవ్, గోరెమియ, పద్మయ్య, సురేష్, లావణ్య, రోజా, నవ నీతా, కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్, ఏ ఎం సి డైరెక్టర్ చంద్ర మౌళి, బీజేపీ మాజీ అధ్యక్షులు మల్లేశం, గ్రామ పెద్దలు గడ్డం దేవయ్య, మహిళ సంఘం అధ్యక్షు రాలు, సి ఏ లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం కబడ్డీ వాలీబాల్ పోటీలలో నియోజకవర్గ మొదటి స్థానంలో బోయినపల్లి క్రీడాకారులు..

**సూర్య బోయినపల్లి**

శుక్రవారం రోజు సీఎం కప్ చొప్పదండి నియోజకవర్గం స్థాయి బాలుర విభాగంలో కబడ్డీ, కోకో,వాలీబాల్ మూడు ఆటలలో పోటీలు నిర్వహించగా కబడ్డీ, వాలీబాల్ రెండు విభాగాల్లోనూ బోయినపల్లి మండలం మొదటి స్థానంలో నిలిచి ఛాంపి యన్ షిప్‌ను కైవసం చేసుకుంది. పోటీలో అత్యంత ప్రతిభ కనబరిచిన ఎనిమిది మంది క్రీడాకారులు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. మొదటి స్థానంలో నిలిచిన జట్లను జిల్లాస్థాయికి ఎంపికైన క్రీడాకారులను ఎంపీడీవో భీమ జయశిల, ఎంఈఓ శ్రవణ్ కుమార్ అభినందించారు. విజయంలో కీలకపాత్ర వహించిన పిటి,పిడిలను ప్రత్యేకంగా అభినందించారు.



## జగిత్యాలలో విస్తృతంగా పర్యటించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

మున్సిపల్ ఎన్నికల వ్యయ పరిశీలకులు డి.శ్రీనివాస్ శుక్రవారం జగిత్యాల పట్టణంలో విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా పట్టణంలోని 1, 2, 26 వార్డులు ఇతర ప్రాంతాలను ఆయన పరిశీలించారు. విద్యుత్ స్తంభాలపై ఏర్పాటు చేసిన అనధికార ప్రచార పోస్టర్లు, ఫ్లెక్సీలను తక్షణమే తొలగించాలని ఆదేశించారు.పబ్లిక్ ప్రాపర్టీపై ఉన్న ప్రచార సామగ్రిని మునిసపల్ సిబ్బందితో తొలగింపజేశారు. పబ్లిక్ స్థలాల్లో ఎన్నికల నియమావళికి వ్యతిరేకంగా ఉన్న ప్రచారాలను గుర్తించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి కఠినంగా అమలు చేయాలని సూచించారు. ప్రచార ఖర్చులపై నిరంతర పర్యవేక్షణ చేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు. పర్యవేక్షణ బృందాలు సమన్వయంతో పనిచేయాలని సూచనలు చేశారు. ఎన్నికల సమయంలో నిబంధనలు అందరూ తప్పనిసరిగా పాటించాలని అన్నారు.



## విద్యార్థులు మానవత విలువలు పెంపొందించుకోవాలి

**సూర్య,రాయికల్**

మండలం లోని అల్లిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బంగారు తల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మోటివేటర్ కొలగాని నరేష్ మాట్లాడుతూ విద్యార్థులకు భవిష్యత్ అవసరాల దృష్ట్యా విద్యార్థి దశలో అనుసరించవలసిన వ్యూహాలు,తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి వివరించారు.ఆత్మవిశ్వాసం,కెరియర్ మార్గదర్శకత్వం,మానవ విలువలు, జ్ఞాపకశక్తి పెంపు పై వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు గుర్రం శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాయులు రాజేందర్,వసంతరావు, లక్ష్మి,రాజశేఖర్, రతిలాల్,శంకరయ్య,జీవన్ రెడ్డి, రాజన్న,రజిత,మహేష్,మల్లారెడ్డిలు పాల్గొన్నారు.



## వ్యాస రచన పోటీలో సయ్యద్ రిజ్వానాకు ప్రథమ స్థానం

**సూర్య కొడిమ్యాల**

తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కార్యాలయంలో నిర్వహించిన వ్యాస రచన పోటీలో ఉమ్మడి జిల్లా స్థాయిలో కొడిమ్యాల మండలం తుర్కశినగర్ గ్రామానికి చెందిన సయ్యద్ రిజ్వానా ప్రథమ స్థానం సాధించారు."రాజ్యాంగంలోని న్యాయ వ్యవస్థ - బడుగు వర్గాల అణిచివేత" అనే అంశంపై ఆమె రాసిన వ్యాసానికి ఈ గౌరవం లభించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ సయ్యద్ రిజ్వానాను అభినందించి, ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.



## పాఠశాలను సందర్శించిన సర్పంచ్

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండలం గర్జనపల్లి ప్రభుత్వ పాఠశాలను గ్రామ సర్పంచ్ రాకేష్ గౌడ్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఉదయం స్కూల్ అసెంబ్లీకి హాజరై విద్యార్థులతో మాట్లాడారు. రెగ్యులర్‌గా పాఠశాలకు హాజరు కావాలని, ఉపాధ్యాయులు చెప్పే పాఠాల్ని శ్రద్ధగా వినాలని కోరారు. పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని సూచించారు.అనంతరం జనవరి నెలలో 100 శాతం హాజరైన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంగళ శ్రీనివాస్ ఉపాధ్యాయులు రవి, ప్రేమ్ సాగర్, బలరాం, మంజుల, శ్రీనివాస్, కవిత, కార్తీక్‌లు ఉన్నారు.



## కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ...

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల తహశీల్దార్ ముక్తార్ పాషా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వీర్నపల్లి సర్పంచ్ మల్లారపు జోష్ణ, ఎఎంసీ చైర్మన్ రాముల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్తో కలిసి 34 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



